ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 9 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 8+12 సంపుటి : 07 సంచిక : 172 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నాగార్జున సాగర్ ప్రాజెక్టు

# 24 గేట్లు ఎత్తివేత..



## వరద బాధితులను ఆదుకోవడంలో

# సాయం చేయండి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (అక్షరం న్యూస్)**

తెలంగాణ వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ కంపెనీలు, ఇతర రంగాల్లోని ప్రముఖులు స్పందించాలని కోరారు. "వరద బాధితులను ఆదుకోవడానికి చేతనైనంత సహాయాన్ని అందించండి. మానవత్వం ప్రదర్శించాల్సిన సమయమిది" అని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు తెలంగాణ సీఎంఓ ఎక్స్ వేదికగ%% క్యూఆర్ కోడ్ ఒక పోస్ట్ చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలను చెక్కుల రూపంలో లేదా ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఆన్‌లైన్ బ్యాంకింగ్, యూపీఐ పేమెంట్ యాప్స్ ద్వారా పంపవచ్చు అన స్పష్టం చేసింది. ఇక కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సీఎస్ఆర్ కింద విరాళాలు అందించే సంస్థలు కింద ఇచ్చిన రెండో క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లింపులు జరపవచ్చని పేర్కొంది.



## అర్హులైన ప్రతి జర్నలిస్ట్‌కు

# ఇళ్ల స్థలాలు..



## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వరద బాధితుల

# నిరసన సెగ



**ఖమ్మం, సెప్టెంబర్ 8 (అక్షరం న్యూస్)**

ఖమ్మం జిల్లాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి నిరసన సెగ తగిలింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పర్యటిస్తున్న కిషన్ రెడ్డికి వరదలకు తాము సర్వం కోల్పోయినా కేంద్రం నుంచి తమకు ఎలాంటి సహాయ సహకారాలు అందలేదని నిలదీశారు వరద బాధితులు .దీంతో పొంగులేటి వారికి నచ్చ జెప్పారు అనంతరంకిషన్ రెడ్డి, , పొంగులేటి , ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఖమ్మం బాధితుల కోసం అదనపు డిజాస్టర్ నిధులు తీసుకువస్తానని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. వరద ప్రాంతాల్లో ప్రజల పరిస్థితి దయనీయంగా ఉందని..వరద బాధితులు కష్టాల్లో ఉన్నారన్నారు.

# హైడ్రా సంచలన నిర్ణయం..

## ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఏళ్ల తరబడి నిర్మించిన భవనాలను కూల్చబోం

## హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (అక్షరం న్యూస్)**

అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కీలక నిర్ణయం తీసుకుంది. ఎఫ్ టీఎల్, బఫర్ జోన్లలో ఏళ్ల తరబడి నిర్మించిన భవనాలను కూల్చబోమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రకటించారు. ఆ మేరకు ప్రజలకు హామీ ఇస్తున్నామని తెలిపారు. అయితే, నిబంధలనకు విరుద్ధంగా ఉండి, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కట్టడాలను మాత్రమే కూల్చివేస్తున్నట్టు వెల్లడించారు. చెరువుల పరిసర ప్రాంతాల్లో నిర్మించిన కమర్షియల్ భవనాలను, కొత్తగా నిర్మిస్తున్న వాటిని మాత్రం కచ్చితంగా కూల్చివేస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తేల్చి చెప్పారు. భవిష్యత్తులో ఎవరు కూడా ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో నిర్మాణాలు చేయాలంటే భయపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక, ఎవరైనా చెరువుల పరిసర ప్రాంతాల్లో ఉండే ఇళ్లను కొనుగోలు చేసే సమయంలో అవి ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ల పరిధిలోకి ఏమైనా వస్తాయా అన్నది చెక్ చేసుకున్న తర్వాతే కొనుగోలు చేయాలని హైడ్రా కమిషనర్ సూచించారు. నివాసం ఉంటున్న గృహాలను కూల్చబోం. ఎఫ్టీఎల్, బఫర్‌జోన్‌లో అనుమతి లేకుండా నిర్మిస్తున్నారు. కొత్త నిర్మాణాలు మాత్రమే కూలుస్తున్నాం. ఇప్పటికే నిర్మించి నివాసముంటున్న




## దేశంలో ఫస్ట్ మంకీపాక్స్

# అనుమానిత కేసు..

### అప్రమత్తం చేసిన కేంద్రం

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (అక్షరం న్యూస్)**

ఇటీవల గత కొన్ని రోజులుగా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో వెలుగులోకి వచ్చిన మంకీపాక్స్ కేసు ఇప్పుడు భారత్ కూడా వచ్చేసింది. ఇటీవల మంకీపాక్స్ సోకిన ఓ వ్యక్తికి ఈ వ్యాధి ఉన్నట్లు అనుమానిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం వెల్లడించింది. రోగిని ఆసుపత్రిలో ఐసోలేట్ చేశారని, ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని తెలిపింది. ఆ వ్యక్తి నమూనాను సేకరించి, మంకీపాక్స్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారించేందుకు పరీక్షలు చేస్తున్నారు.




## మరో మూడు రోజులు

# వానలే!



**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మూడు రోజులు కుండపోత వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఈ నేపథ్యంలో రేపు 5 జిల్లాలకు, ఎల్లుండి 4 జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం రేపు వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది

## ఏసీబీ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్!



### 20 రోజులుగా హోటల్ గదిలో బంధించి..

# బాలికపై దారుణం



# హైడ్రా సంచలన నిర్ణయం..

ఇళ్లను కూల్చివేయడం లేదు. ఎఫ్టీఎల్, బఫర్‌జోన్‌లో స్థలాలు, ఇళ్లు కొనుగోలు చేయొద్దు. కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. తర్వాత ఇబ్బందులు పడొద్దు' అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచించారు.

హైడ్రా ప్రకటనలో కీలకాంశాలు.. 1.ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో నిర్మించిన కట్టడాలు ఆక్రమించినప్పటికీ.. ఇల్లు, నివాసం ఏదీ కూల్చివేయడం లేదు.

2.ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లోకి వచ్చే కొత్త నిర్మాణాలు మాత్రమే కూల్చివేస్తాం. మాదాపూర్ సున్నం చెరువు, దుండిగల్‌లోని మల్లంపేట్ చెరువులో ఈ రోజు కూల్చిన నిర్మాణాలు నిర్మాణంలో ఉన్నాయి. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లలో అనుమతి లేకుండా నిర్మిస్తున్నారు.

3.అమీన్‌పూర్‌లో కూల్చివేసిన నిర్మాణాలు.. ప్రధానంగా కాంపౌండ్ గోడలు, గదులు, షెడ్‌లు ఆక్రమణకు గురయ్యాయి. కాటసాని రాంభూపాల్ రెడ్డికి సంబంధించిన కొన్ని షెడ్లను కూల్చివేశాం. ఏ వ్యక్తి ఆక్రమించిన ఇల్లు, నివాసం కూల్చలేదు.

4.మల్లంపేట చెరువు, దుండిగల్‌లో కూల్చిన 7 విల్లాలు ఇప్పటికీ నిర్మాణంలో ఉన్నాయి. వాటిలో ఎవరూ లేరు. భవన నిర్మాణ అనుమతులు లేకుండా ఎఫ్‌టిఎల్‌లో ఉన్నాయి. బిల్డర్ విజయలక్ష్మి (స్థానికంగా లేడీ డాన్ అని పిలుస్తారు). ఆమెపై అనేక క్రిమినల్ కేసులు బుక్ అయ్యాయి.

5.సున్నం చెరువులోని నిర్మాణాలను గతంలో కూడా కూల్చివేశారు. కానీ.. వాటిని మళ్లీ తిరిగి నిర్మిస్తున్నారు. అందుకే వాటిని కూల్చివేశాం

.6.బిల్డర్ విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తదితరులపై స్థానిక పోలీస్ స్టేషన్లలో క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వారిపై చాలా ఫిర్యాదులు వచ్చాయి.

7.ఎవరి ఇళ్లు కూల్చబోమని హైదరాబాద్ ప్రజలందరికీ హామీ ఇస్తున్నాం.

8.ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్న ఇల్లు, ఫ్లాట్, భూమిని కొనుగోలు చేయవద్దని ప్రజలను కోరుతున్నాము. అటువంటి ఆస్తుల కొనుగోలుదారులకు సంబంధించి ఏదైనా సందేహం ఉంటే.. వారు హెచ్ఎండీఏ వెబ్‌సైట్‌ను గానీ.. అధికారులను గానీ సంప్రదించాలి.

# నష్టం ఆధారంగా పరిహారం ఇవ్వాలి...

## ముంపుకు గురైన ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్లు
## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
## కస్నాతండాలో వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ





**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్)**

వరదల కారణంగా రైతాంగంతో పాటు నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న ప్రజలు తీవ్రంగా నష్టపోయారని నష్టం ఆధారంగా పరిహారం ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఎకరాకు రూ. 10వేల పరిహారం ఏమూలకు సరిపోదని కొన్ని ప్రాంతాలలో భూముల ఆనవాళ్లు కనిపించకుండా మేటలు వేశాయని మరికొన్ని ప్రాంతాలలో భూమి కోతకు గురైందని ఆయన తెలిపారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం కస్నాతండాలో వరద బాధిత కుటుంబాలకు సిపిఐ ఖమ్మంజిల్లా సమితి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసిన దుప్పట్లను పంపిణీ చేశారు. కస్నాతండాలో బాధిత ప్రజలను కలిసి వివరాలు తెలుసుకుని ఓదార్చే ప్రయత్నం చేశారు. పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్న కూనంనేని వరదల కారణంగా ఇండ్లలో జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించారు. దుప్పట్ల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ కనీవినీ ఎరుగని విపత్తు సంభవించిందని విపత్తుకు అనుగుణంగా ప్రభుత్వం కూడా తగు రీతిలో స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరివాహక ప్రాంతాలలో భూములకు విపరీతమైన నష్టం జరిగిందని పంటలు కొట్టుకుపోవడమే గాక భూమి సాగుకు పనికి రాకుండాపోయిందని, పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తే తప్ప తిరిగి. ఆ భూముల్లో సాగు చేసే పరిస్థితి లేదని కూనంనేని తెలిపారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పంట నష్టం అంచనాతో పాటు భూములకు జరిగిన నష్టాన్ని కూడా అంచనా వేసి తిరిగి సాగుకు అనుకూలంగా మార్చుకునేందుకు రైతులకు ఆర్థిక సాయం చేయాలని సాంబశివరావు కోరారు. ప్రభుత్వం ఇచ్చే రూ. 10వేలు ఎందుకు సరిపోవని దీనిపై పునరాలోచన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కొన్ని ఇండ్లలో పేద, –మధ్యతరగతి ప్రజలు స్వరం కోల్పోయారని వారికి బాసటగా నిలవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. –పరిహారం విపత్తు సమయంలో పరిహారం ప్రకటించే ముందు పాత పద్దతులను సవరించాని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం ఈ వరద నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కూనంనేని డిమాండ్ చేశారు. ప్రాథమిక అంచనా ప్రకారం రూ. 5,438 కోట్ల నష్టం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక అంచనా వేసిందని నష్టపోయిన ప్రాంతాలకు తక్షణ సాయం ప్రకటించాలని కూనంనేని కోరారు. తెలంగాణ విషయంలో వివక్ష ప్రదర్శిస్తున్న కేంద్ర ప్రభుత్వం కనీసం విపత్తు సమయంలోనైనా ఆదుకునేందుకు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ

జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, అజ్మీర రామ్మూర్తి, సిహెచ్ సీతామహాలక్ష్మి, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, తాటి నిర్మల, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మాజీ ఎంపిటిసిలు ఏలూరి భాస్కరావు, బానోత్ రామ్మూర్తి, మాజీ సర్పంచ్ అజ్మీర ఆశ, పగిళ్ల వీరభద్రం, యడ్లపల్లి శంకరయ్య, కూచిపూడి రవి, పలువురు సిపిఐ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# బెజవాడ బాధితులకు నిత్యవసర కిట్లను పంపిణీ చేసిన జెకెసీటి

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 8/ అక్షరం న్యూస్ :**

భారీ ఎత్తున విస్తారంగా కురిసిన వర్షాలతో విజయవాడలోని సింగ్ నగర్, దాబాకొట్టు సెంటర్. బాంబే కాలనీతో పాటుగా మరెన్నో ప్రాంతాలు జలమయమై జన జీవనం అతలాకుతలం అయింది. మీడియా మాధ్యమాల ద్వారా ప్రసార సాధనాల ద్వారా విషయాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకున్న అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ లోని నిమ్మలగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు తెలుగుదేశం నాయకులు మహమ్మద్ జమాల్ ఖాన్ తన సహచర సిబ్బందిని జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సహాయంతో ప్రతి కుటుంబానికి ఐదు కేజీల బియ్యం, చింతపండు, ఉప్పు, పప్పు, కారం మంచి నూనె తోపాటుగా బంగాళ దుంపలు కూరగాయలను కూడా చేర్చి 500 కిట్లను విజయవాడ నగరానికి చేరుకున్నారు. నగరంలోని తొలుత సింగ్ నగర్ షాది ఖానా వీధిలో 200 మంది నిర్వాసిత కుటుంబాలకు అలాగే డాబా కొట్టు సెంటర్ లో 100 కుటుంబాలు బాంబే కాలనీలో మరో వంద కుటుంబాలు సుందర్ నగర్ లో వంద కుటుంబాల మొత్తం 500 కుటుంబాల నిర్వాసితులకు తొమ్మిది లక్షల రూపాయల విలువ చేసే నిత్యవసరాలను జేకెసిటీ ట్రస్ట్ భాద్యులు జమాల్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్ చేతుల మీదుగా నిత్యవసరాలను అందజేశారు. ఈ సందర్భంగా సింగ్ నగర్ షాది ఖానా కు చెందిన కొందరు నిర్వాసితులు మాట్లాడుతూ ఇంతవరకు ఏ ఒక్కరు కూడా తమ వద్దకు వచ్చ సమస్యలను తెలుసుకొని ఇంటి వద్దకు వచ్చి సహాయం చేసిన సందర్భాలు ఏమీ లేవని ఎవరో తెలియదు మన్యప్రాంత ముంపు మండలాల్లో ఉంటున్న వ్యక్తి మీడియా మాధ్యమాల ద్వారా మా బాధలను చూసి చలించి ఇక్కడకు వచ్చి సహాయం అందించినందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందని వారి సహాయ సహకారాలు ఎప్పుడూ అందరికీ ఉండాలని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి మనిషి తనకోసం ఈ సమాజం ఏమి చేసిందని ప్రశ్నించే కంటే తను సమాజం కోసం ఏమి చేశానని ఆత్మ విమర్శ చేసుకోవటమే మనిషి యొక్క నిజమైన నైతికత్వమని, జీవరాశుల్లో కల్లా మానవ జీవితం ఉన్నతమైందని ఆశయాలు కూడా ఉన్నతంగా ఉంటేనే ముందుకు వెళ్లడం జరుగుతుందని సాటి మనుషులు ఆపదలో ఉంటే తనకున్న సంపదలో వారికి పంచి కష్టాలను దూరం చేసే కనీస ధర్మం ప్రతి ఒక్కరూ పాటిస్తే ఏ ఒక్కరు కూడా మానవ సమాజంలో



ఇబ్బందులకు గురికారన్నారు. అనంతరం బాధిత కుటుంబాలను ఓదారుస్తూ సహాయ కార్యక్రమాలను ముందుకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సుభాని, షేక్ గౌస్ బాషా, షేక్ సుభాని, నాగుల్ మీరా, టీడీపీ నాయకులు మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు , జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, బురక కన్నారావు, పాయం రామారావు, రసూల్, శ్రీరామ్, పుట్టి రమేష్ బాబు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కనితి మధు, వెంకన్న, సురేశ్, సూఫీ సర్ఫరాజ్ అలీ, జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు జావేద్, రియాజ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ ప్రాజెక్టు
## 24 గేట్లు ఎత్తివేత

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (అక్షరం న్యూస్)**

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. సాగర్ 24 గేట్లు ఎత్తి 2.99 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 588 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు ప్రస్తుత నిల్వ సామర్థ్యం 308 టీఎంసీలు కాగా, పూర్తి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు.

సాగర్ గేట్లు ఎత్తడంతో పర్యాటకులు తరలివస్తున్నారు. ఇవాళం ఆదివారం సెలవు కావడంతో మధ్యాహ్నం సమయానికి పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ప్రాజెక్టు వద్ద ఎలాంటి ప్రమాద ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు, అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ఖమ్మం జిల్లాలోని వైరా జలాశయం ఉధృతంగా ప్రవహిస్తోంది. వైరా జలాశయం 20 అడుగుల పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకుంది. పూర్తిస్థాయి నీటిమట్టం దాటడంతో అలుగు పొంగి పొర్లుతోంది. స్థానికులు వైరా జలాశయం వద్దకు చేరుకుని, ప్రాజెక్టును వీక్షిస్తున్నారు.

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి





**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్)**

భారీ వర్షాలు కురవడంతో వాగులు లోతట్టు ప్రాంతాల్లో 20 ఇళ్ళల్లో వర్షపు నీరు చేరాయి.తల్లాడ మండల పరిధిలోని నారాయణపురం, తల్లాడ, పినపాక, నూతనకల్ గ్రామాలలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ విత్రుతంగా గ్రామాల్లో పర్యటించారు.పినపాక వాగును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను అప్రమత్తం చేస్తూ జెసిపి తోవరద నీరు వెళ్లేలా చర్యలు చేపట్టారు. అవసరం అయితే అక్కడున్న ప్రజలకు పునరావాసం కల్పించాలని అధికారులకు తెలియజేశారు.అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని , ప్రజలకు అందుబాటులో వుండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు , ఎమ్మార్వో, యంపీడీవో, అర్.ఐ పోలీసు అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వరద బాధితుల

# నిరసన సెగ

కేంద్ర ప్రభుత్వం వరద బాధితులను తప్పకుండా ఆదుకుంటుందని%ొ% క్షణాల్లో వచ్చిన భారీ వరద తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని వెల్లడించారు.స్టేట్ డిజాస్టర్ నిధులతో వరద బాధితులను ఆదుకోవాలని..ఇది ప్రకృతి వైపరీత్యం. కలిసికట్టుగా అందరూ నడవాలని కోరారు. మరోసారి తుఫాన్ ముప్పు నేపథ్యంలో అధికారులు రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని.. పార్టీ తరపున వరద బాధితులకు తాత్కాలికంగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు.వరద బాధితులను ఆదుకోవడానికి సామాజిక సంస్థలు స్వచ్ఛంద సంస్థలు కలిసి రావాలని.. రాష్ట్ర ప్రభుత్వ నుండి నివేదిక వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో నిధులు అందిస్తామని ప్రకటించారు. %బాణఖీ% నిధులను గత ప్రభుత్వం సరిగ్గా వినియోగించుకోలేదు.. యుటిలైజేషన్ సర్టిఫికెట్ కూడా ఇవ్వలేదని తెలిపారు.అంతకుముందు ఖమ్మం ధంసలాపురంలోని ఓ ఫంక్షన్ హాల్ లో వరద బాధితులకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.

## అర్హులైన ప్రతి జర్నలిస్ట్‌కు

# ఇళ్ల స్థలాలు..

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (అక్షరం న్యూస్)**

జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు భూకేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమానికి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన ఈ కార్యక్రమంలో జర్నలిస్టులకు ఇంటి కేటాయింపు పత్రాలను సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. జర్నలిస్టులకు ఇళ్లు కేటాయించాలని గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. అయితే, ఇళ్ల స్థలాల కోసం ఏళ్ల తరబడి ఇళ్ల స్థలాల ఎదురు చూసిన జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలో 73 మంది నిజాన్ని చూడక ముందే కన్నుమూశారని రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు.అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఫ్యూచర్ సిటీలో ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని%ొ% జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల పట్టాలు, హెల్త్ కార్డులు ఇచ్చే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### దేశంలో ఫస్ట్ మంకీపాక్స్

# అనుమానిత కేసు

ఈ నేపథ్యంలో ఆ కేసు మూలాలను గుర్తించడానికి, దేశంలోని మరిన్ని ప్రాతాల్లో అంచనా వేయడానికి కాంటాక్ట్ ట్రేసింగ్ కొనసాగుతోందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.అయితే ఆ వ్యక్తి విదేశాల నుంచి తిరిగి వచ్చిన క్రమంలో జ్వరం వంటి లక్షణాలు కనిపించడంతో అదుపులోకి తీసుకున్నారు. కానీ అనుమానిత రోగి వివరాలను ఆరోగ్య మంత్రిత్వ శాఖ పంచుకోలేదు. అనుమానిత రోగి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, అతన్ని ఐసోలేషన్‌లో ఉంచి నిరంతరం పర్యవేక్షిస్తున్నారని మంత్రిత్వ శాఖ తెలిపింది. రోగిని క్రమం తప్పకుండా పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. పేషెంట్ శాంపిల్స్ టెస్ట్ రిపోర్ట్ వచ్చిన తర్వాతే ఏదో ఒక క్లారిటీ వస్తుంది. ప్రస్తుతం అతనితో పరిచయం ఉన్న వ్యక్తులను విచారిస్తున్నారు. మంకీ పాక్స్ మధ్య, పశ్చిమ ఆఫ్రికా దేశాల్లో ఎక్కువగా ప్రభావితమైంది. కాంగోలో ఇప్పటివరకు దాదాపు 18 వేల మంకీ పాక్స్ కేసులు నమోదయ్యాయి.

### 20 రోజులుగా హొటల్ గదిలో బంధించి..

# బాలికపై దారుణం

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్‌లోని నారాయణగూడలో దారుణం చోటుచేసుకుంది. నిర్మల్ జిల్లాకు చెందిన ఓ బాలికను ఓ హొటల్ గదిలో బంధించి 20 రోజులుగా లైంగికంగా దాడి చేశాడు. బాలికపై జరుగుతున్న అఘాయిత్యం గురించి తెలుసుకున్న షీటీమ్స్ సిబ్బంది ఆదివారం సాయంత్రం బాలికను రక్షించడంతో విషయం వెలుగులోకి వచ్చింది.నిజామాబాద్ జిల్లా భైంసాకు చెందిన ఓ బాలికకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక యువకుడు పరిచయమయ్యాడు. అతని ట్రాప్‌లో చిక్కుకున్న బాలికకు పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి హైదరాబాద్‌కు రప్పించాడు. నారాయణగూడలోని ఓ లాడ్జికి తీసుకెళ్లాడు. అక్కడే బంధించి 20 రోజులుగా లైంగికంగా దాడికి పాల్పడ్డాడు.

బాలిక ఎట్టకేలకు యువకుడి కళ్లుగప్పి ఫోన్ ద్వారా తల్లిదండ్రులకు వాట్సాప్‌లో లొకేషన్ షేర్ చేసింది. దీంతో బాలిక తల్లిదండ్రులు హుటాహుటిన హైదరాబాద్ చేరుకుని షీ టీమ్స్‌ను ఆశ్రయించారు. నారాయణగూడలోని హొటల్‌లో బాధితురాలి లొకేషన్ గుర్తించిన పోలీసులు, షీ టీమ్స్ ఘటనాస్థలికి చేరుకుని బాలికను రక్షించారు. యువకుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు.

### మరో మూడు రోజులు

# వానలే!

ఈ నెల 8వ తేదీన కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.9వ తేదీన ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఆదిలాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ రెండు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది.

## ఏసీబీ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్!

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (అక్షరం న్యూస్)**

ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) డైరెక్టర్ జనరల్ గా ఐపీఎస్ విజయ్ కుమార్ (అదివారం) బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు ఏసీబీకి డైరెక్టర్ జనరల్ గా ఉన్న సీవీ అనంద్ సమక్షంలో విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలోనే సీవీ ఆనంద్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. కాగా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సీవీ ఆనంద్ నియమితులైన విషయం తెలిసిందే.

# కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

### రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు ,అధికారులకు సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన సిపి



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**


రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయం లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ అడ్మిన్ డీసీపీ సి రాజు ,ఇతర అధికారులతో లతో కలిసి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. కమిషనరేట్ లో వినాయక మండపం ఏర్పాటు చేయడం పట్ల ఉద్యోగుల కుటుంబాలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. పోలీస్ కుటుంబాలు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుసందర్భంగా సీపీ మాట్లాడుతూ... ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను



నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ముఖ్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కలిస్తుందని, పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల వద్ద నిర్వాహకులు , యువత పోలీస్ వారి సూచనల ప్రకారం జాగ్రత్తలు తీసుకుంటున్నారని, ఇదేరీతిలో ఈరోజు నుండి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు సీపీ తెలిపారు.పూజా కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్, ఆర్ ఐ సంపత్, ఆర్ఎస్ఐ శ్రావణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్.

### శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు .



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 6 / అక్షరం టౌన్ న్యూస్: –**

కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ పీసీసీ కొత్త ఛీఫ్ గా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను నియమించారు. ప్రస్తుతం తెలంగాణ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ మూడేళ్ల పాటు టిపీసీసీ పదవిలో కొనసాగనున్నారు. NSUI యూత్ కాంగ్రెస్ నుంచి పీసీసీ చీఫ్ గా ఎదిగిన మహేశ్ కుమార్ గౌడ్ కు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రాబోయే రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో పార్టీ సత్తా చాటుతుందని ఆయన అన్నారు.

## ఎన్టిపిసి టౌన్షిప్‌లో ఘనంగా వినాయక పూజలు



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి టౌన్షిప్ షాపింగ్ సెంటర్ వద్ద గణేష్ పూజ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. వినాయక చవితి సందర్భంగా శనివారం విగ్రహ ప్రతిష్ట చేశారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎన్ టి పి స ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈడి తో పాటు జనరల్ మేనేజర్లు త్రిపాఠి సహా సింగరాయ ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ గుర్తింపు యూనియన్ సెక్రటరీ జనరల్ బాబర్ సలీం పాషా హాజరుకాగా గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి రాజేశ్వర్ స్వాగతం పలికారు. యూనియన్ నాయకులకు కూడా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొమ్మిది రోజులపాటు పూజా కమిటీ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే అనుచరులు దీటి బాలరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీటి బాలరాజు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సోమరపు సత్యనారాయణ అనుచరులు సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగస్వామి,కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ , సో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మహంకాళి, కాంగ్రెస్ పార్టీ గోదావరి ఖని పట్టణ అధ్యక్షులు తిప్పరపు శ్రీనివాస్ , బిసి సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు గట్ల రమేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సింహాచలం, ఎస్సీ సెల్ 2 డివిజన్ అధ్యక్షులు అల్లిశంకర్ ,స్వామిఎండి అజీమ్ చంద్రశేఖర్ గౌడ్ వీర లింగం జూలూరి అశోక్ దుర్గయ్య సతీష్ కుమార్ కలీం శ్రీనివాస్ శరత్ కుమార్ రామారావు శివ రంజిత్ కుమార్ దినేష్ జబ్బర్ తదితరులు అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## సాంబయ్యపల్లెలో సీఎమ్ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 07 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి మండలం సాంబయ్య పల్లె గ్రామంలో శనివారం రోజున ఉదయం సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసినారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నవీన్, కాట్న పెల్లి మాజీ ఎంపిటిసి కట్టెకోల తార –లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ.




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 7/ అక్షరం న్యూస్ :**

జెడి ఫౌండేషన్, భద్రాచలం ఆధ్వర్యంలో వినాయక చవితి నీ పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ పక్కన ఉన్న శ్రీ కనకదుర్గమ్మ దేవాలయం నందు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ప్రారంభించిన దేవాలయ ఈవో సుదర్శన్ మరియు దేవాలయ అర్చకులు విశ్వనాథం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఎకో ఫ్రెండ్లీ మట్టి విగ్రహాలను వాడటం వల్ల సమాజానికి మేలు చేసినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా దేవాలయ చైర్మన్ సతీష్ , జెడి ఫౌండేషన్ కోఆర్డినేటర్ హన్సీ పవన్, కడలి నాగరాజు, యూసుఫ్ మియా, కృష్ణ మోహన్, ఎన్ వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి అటవీ అభివృద్ధి కార్పొరేషన్ భారీ విరాళం

### సీఎం,డిప్యూటీ సీఎంకు కు రూ.2 కోట్లు కార్పొరేషన్ నుంచి అందించిన చైర్మన్ పొదెం వీరయ్య



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 7 /అక్షరం న్యూస్ :**

ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాలు దెబ్బతిన్న క్రమంలో, అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు తమ వంతు సహాయంగా తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి భారీ విరాళం అందించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య ఆధ్వర్యంలో ఆ శాఖ అధికారులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి రూ. 2 కోట్ల ఫ్లడ్ రిలీఫ్ ఫండ్ అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్, ఏఐసీసీ మెంబర్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం మాజీ శాసనసభ్యులు శ్రీ పొదెం వీరయ్య మాట్లాడుతూ... ప్రకృతి వైపరీత్యంతో అనేక ప్రాంతాలు దెబ్బతిన్నాయని, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ క్రమంలో తమ వంతు సహాయంగా కార్పొరేషన్ నుంచి ప్రభుత్వానికి వితరణ అందించడం జరిగిందని తెలిపారు. అన్ని ప్రాంత ప్రజలను ఆదుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజలు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎండి చంద్రశేఖర్ రెడ్డి , కార్పొరేషన్ జిఎం స్కైలాబ్స్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామసహాయం సురేందర్ రెడ్డి , బసవరాజు సారయ్య తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్నేషనల్ పోటీలలో బంగారు పతకం సాధించిన వంశీని అభినందించిన ఎమ్మెల్యే

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 7/ అక్షరం న్యూస్ :**

సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశి అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 3 వరకు జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో 9 దేశాలతో తలపడి, ఇండియాకు బంగారు పతకం సాధించడం జరిగింది. వచ్చే నెల 4 వ తేదీ నుండి 13వ తేదీ వరకు, సౌత్ ఆఫ్రికా లోని సన్ సిటీ లో జరిగే కామన్వెల్త్ గేమ్స్ లో పవర్ లిఫ్టింగ్ పోటీలకు తెలంగాణ నుండి భారతదేశం తరుపున ఎంపిక అవ్వడం కూడా జరిగింది. ఈ ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకం సాధించిన వంశీని, మరియు కోచ్ జివి రామిరెడ్డిని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను, ఎమ్మెల్యే అభినందించడం జరిగింది.కాగా వచ్చే నెలలో సౌత్ ఆఫ్రికా లో జరిగే పవర్ లిఫ్టింగ్ పోటీలకు 1,60,000 రూపాయలు రాను పోను ఖర్చులకు చెల్లించవలసి ఉండగా,రాష్ట్ర శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి తో భద్రాచలం ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడడం జరిగింది. శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డీ స్పందించి జిల్లా అసోసియేషన్ వారు మరియు స్టేట్ అసోసియేషన్ వారు వంశీని తీసుకుని సోమవారం హైదరాబాద్ రమ్మని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ( నేషనల్ పవర్ లిఫ్టర్ ) భీమవరపు వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.




## పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యత



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 7/ అక్షరం న్యూస్ :**

మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడాలని రాబోయే భావి తరాలకు ఉజ్వల భవిష్యత్ అందించాలనేదే ముఖ్య ఉద్దేశం అని 9ఎక్స్ప్రెస్ న్యూస్ టీం అధ్వర్యంలో మట్టి గణనాథుని విగ్రహాలను ఉచిత పంపిణీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ సెంటర్ నందు వినాయక చవితి సందర్భంగా 1000 మట్టి విగ్రహాలను పంచుతూ పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ భక్తులు పర్యావరణ పరిరక్షణకై మట్టితో తయారు చేసిన విగ్రహాలకు పూజ కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతూ 9ఎక్స్ప్రెస్ న్యూస్ టీం నేతృత్వంలో ప్రత్యేకంగా మట్టితో తయారుచేసిన గణనాథుని విగ్రహాలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకై తోడ్పడుతున్న 9ఎక్స్ప్రెస్ న్యూస్ మీడియా బృందానికి భద్రాచలం పట్టణ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సమాజ సేవ సంఘ కర్త జిందా, జర్నలిస్టులు లక్ష్మీకాంత్, రవికుమార్, తమ్మల్ల రాజేష్, పుష్పగిరి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహ ప్రతిష్టాపన



**చొప్పదండి/ కరీంనగర్,సెప్టెంబర్ 07 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి మండలం లోని రేవల్లే గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమం లో హనుమాన్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గణనాథుడి పూజకు వేళాయె

### మంటపాలో కొలువుదీరిన గణనాథులు



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/సెప్టెంబర్ 7 (అక్షరం న్యూస్)**

గంభీరావుపేట మండలం తో పాటు అన్ని గ్రామాలలో ముందుగా అలంకరించుకున్న మండపాల్లో ఈరోజు కొలువైన గణపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.విఘ్నేశ్వరుడి కరుణాకటాక్షాలు ప్రజలపై ఉండాలని భక్తులు వేడుకున్నారు

## విద్యార్థిలు పాఠశాలలో ఉపాధ్యాయుల జాడా ఏది....?

- చేసేదేంమీలేక తిరిగి ఇంటికి వెళ్తున్న విద్యార్థులు
-జంగాలపల్లి పాఠశాలలో రెండు రోజులుగా ఇదే తంతూ....
- సమయ పాలన పట్టించాన్ని ఉపాధ్యాయులు
- పట్టించుకోని ఎంఈఓ అధికారులు

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ సెప్టెంబర్8(అక్షరం న్యూస్)**

మండలం లోని జంగాలపల్లి చిన్న తండ కోయగుంపు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలాలలో రెండు రోజుల నుంచి విద్యార్థులు వస్తున్నారు కానీ ఉపాధ్యాయుల జాడా లేదు దీంతో పాఠశాలాలకు వచ్చి విద్యార్థులకు పాఠాలు బోధించే ఉపాధ్యాయులు లేక ఏంచేయాలో తోచక ప్రాంగణం లో కొద్ది సేపు ఆటలాడుకోని తిరిగి ఇంటికి వెళ్ళి పోతున్నారు ఉపాధ్యాయులు సక్రమంగా పాఠశాలకు సరిగా హాజరు కాకపోవడంతో పిల్లలకు చదువు ఎవరు చెప్తురని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు దీనిపై జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు



# బ్రాహ్మణకుంట చెరువుపై హైదరాబాద్ ప్రజాభవన్‌లో పిర్యాదు.

**-బ్రాహ్మణ కుంట చెరువు శిఖం భూమిని కబ్జా నుండి కాపాడండి.**
**-తప్పుడు రిపోర్టులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోండి.**
**-ఏఐఎఫ్. బీ జిల్లా ప్రధాన కార్యదర్శి బందారి శేఖర్ డిమాండ్**



**చొప్పదండి/ కరీంనగర్ సెప్టెంబర్ 07 )అక్షరం న్యూస్ )**
అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణం లోని బ్రాహ్మణ కుంట చెరువు శిఖం భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని, తప్పుడు రిపోర్టులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం రోజున హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో ముఖ్యమంత్రి కి కరీంనగర్ జిల్లా ఏఐఎఫ్. బీ జిల్లా ప్రధాన కార్యదర్శి బందారి శేఖర్ ఫిర్యాదు చేసినారు. అనంతరం బందారి శేఖర్ మాట్లాడుతూ చొప్పదండి పట్టణం లోని బ్రాహ్మణ కుంట చెరువు శిఖం భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి, మున్సిపల్, రెవిన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినా కూడా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అందుకే హైదరాబాదులోని ప్రజాభవన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. బ్రాహ్మని కుంట చెరువు పై తప్పుడు రిపోర్టులు ఇచ్చిన తహసీల్దార్ నరేందర్, ఆర్ ఐ జీవన్ రెడ్డి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెరువు శిఖం భూమి సర్వే నెంబర్ 300 లో పూర్తి విస్తీర్ణం తీసి హద్దులు నిర్ణయించాలని, శిఖం భూమి పక్కనే ఉన్న పట్టభూమి సర్వే నెంబర్ :301 లో పూర్తి విస్తీర్ణం తీయాలని వారు అమ్మకోగా ఎంత భూమి మిగిలి ఉన్నదో బయట పెట్టాలని డిమాండ్ చేసారు. ప్రస్తుత చొప్పదండి తహసీల్దార్ రీసర్వే నిర్వహించి చెరువు శిఖం భూమిని కబ్జదరులా నుండి కాపాడాలని డిమాండ్ చేశారు. భూముల ధరలు పెరగడంతో భూ మాఫియా కబ్జాదారులు చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేస్తున్నారని విమర్శించారు. చెరువులో ఉన్న అక్రమ నిర్మాణాల ఉంటే కూల్చివేతలో రాజి పడకుండా కూల్చివేయాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణ కుంట కుంట శిఖం చెరువుకు హద్దులు నిర్ణయించినాకే మున్సిపాలిటీ నుండి నిర్మాణం అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చెరువులు కబ్జాదారులకు కాపలాదారులుగా రెవిన్యూ, ఇగిగేషన్ , మున్సిపాలిటీ అధికారులు ఉంటున్నారని ఆరోపించారు. బ్రాహ్మణ కుంట చెరువుకు హద్దులు నిర్ణయించకుండా, ఇరిగేషన్ నుండి ఎన్‌ఓసీలు లేకుండా మున్సిపల్ కమిషనర్ నిర్మాణ అనుమతులు ఇస్తే కమిషనర్ పై ఆందోళన పోరాటలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి. ప్రశాంత్ కుమార్, ఇతరులు పాల్గొన్నారు.

## వివిధ రూపాల్లో కొలువుదీరిన బొజ్జగణపయ్యలు గణనాథుడికి భక్తి శ్రద్ధలతో విశేష పూజలు





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -08(అక్షరం న్యూస్ )**
మండల వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలను ప్రజలు శనివారం వాడవాడలా వినాయకున్ని నిలుపుకొని వేడుకలను ఘనంగా జరుపుతున్నారు. ఒక్కో గ్రామంలో సుమారు 2 నుండి వరకు10 గణనాధులను ఏర్పాటు చేసుకున్నారు. . ఈసారి రంగుల వినాయకుల ఏర్పాటు ప్రత్యేకతను సంతరించుకుంది చాలా ప్రదేశాల్లో అవగాహన చేసిన కమిటీలు ఈసారి ప్యారీస్ విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారు . ఇప్పటికే పోలీసు శాఖ ఆధ్వర్యంలో మండప కమిటీలకు ఎస్ ఐ, సి ఐ లు సలహాలు సూచనలు చేసారు . ఉదయం నుండి మొదలు కొని సాయంత్రం వరకు షెడ్యూల్ ప్రకారంగా వేద పండితులు ఆయా మండపంలో గణనాథులను వేద మంత్రోచ్చారణ మధ్య ప్రతిష్ఠించారు. గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు హాజరైన ప్రజలకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. గత మూడు రోజులుగా ఉత్సవ కమిటీల సభ్యులు చందాలు వసూలు చేయడంలో పూర్తి స్థాయిలో నిమగ్నమై విగ్రహాలను తీసుకువచ్చారు మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రులు ఒక పండుగ వాతావరణం లో జరుగుతున్నాయి. గణేష్ మండపాల వద్ద విద్యుత్ కాంతుల శోభతో ప్రత్యేక కళను సంతరించుకున్నాయి
.

# విద్యా కమిషన్ చేర్మెన్ ను కలిసిన పార్లమెంట్ కో కన్వీనర్ కనమెని చక్రధర్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -08(అక్షరం న్యూస్ )**
ప్రీప్రైమరీ నుంచి సాంకేతిక విద్య, యూనివర్సిటీ స్థాయి విద్య వరకు నూతన విద్యావిధానాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 'తెలంగాణ విద్యా కమిషన్'ను ఏర్పాటు చేయడం తో పాటు విద్యా శాఖ కమిషన్ ఛైర్మన్‌గా మాజీ జయ శంకర్ భూపాలపల్లి కలెక్టర్ గా విధులు నిర్వర్తించిన ఆకునూరి మురళిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి నియామకం చేపట్టడంతో అధివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ చక్రధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యంలో ఎన్నో కష్టాలను తట్టుకొని ,చదువుకుంటనే భవిష్యత్తు ఉంటుందని నమ్మిన వ్యక్తి, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, విద్యారంగంపై ఎనలేని పట్టున్న వ్యక్తి ని ముఖ్యమంత్రి నియామించడం అభినందనియమని అన్నారు.యూనివర్సిటీల్లో పబ్లికేషన్ల సంఖ్య తగ్గడం, పరిశోధన కార్యకలాపాలు కుంటుపడుతుండటంతో వర్తమాన మార్కెట్‌కు అవసరమైన నైపుణ్యాలు కొరవడుతున్నాయి. ఈ సమస్యలను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సమగ్ర మార్పులకు రోడ్‌మ్యాప్‌ను ఖరారు చేసింది అని . ఆ బాధ్యతలను విద్యాకమిషన్‌కు అప్పగించింది అన్నారు . ఉన్నత విద్యలో నాణ్యతా ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ఈ కమిషన్ ప్రభుత్వానికి సూచనలు అంద చేస్తుంది అని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యా విధానాన్ని తీర్చి దిద్దడానికి వీలుగా కమిషన్ పని చేస్తుంది అని తెలిపారు. విద్యా కమిషన్ ఏర్పటు చేసి చేర్మెన్ నియామకము చేపట్టిన మంత్రి రేవంత్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలియచేశారు

## నూతన టిపిసీసీ ప్రెసిడెంట్ ను కలిసిన కనమెని చక్రధర్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -08(అక్షరం న్యూస్ )**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి నూతన అధ్యక్షులు గా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కనమేని -చక్రధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు
బొమ్మ మహేశ్ గౌడ్‌కు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియచేశారు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లెందుకు, ప్రజల సంక్షేమ కార్యక్రమాలపై సీఎం రేవంత్ రెడ్డి కి తొడుగా ఉండి నడవాలని కోరారురాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తాను కూడా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆత్మీయ మిత్రుడిని ఎంపిక చేసినందుకు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. సరైన నాయకున్ని ఎంపిక చేసినందుకు కాంగ్రెస్ పార్టీ వర్గాలు సంబరాలు నిర్వహించుకుంటున్నాయని అన్నారు. కరాటే మాస్టర్ నుంచి కాంగ్రెస్ అధినేత దాక బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎదిగారని,. ఒకే ఏడాది ఆయనకు రెండు పదవులు వరించాయి అన్నారు . అందులో ఒకటి ఎమ్మెల్సీ కాగా, మరొటి పిసిసి అధ్యక్షుడి హెూదా. ఎన్నో ఒడిదుడుకులతో మహేష్ కుమార్ గౌడ్ ప్రస్థానం సాగిందిఅని,. ఆయన బ్రతుకుదెరువు కోసం కరాటే మాస్టర్‌గా జీవనం సాగిస్తూ దివంగత నేత డిఎస్ పిలుపు మేరకు ఎన్ఎస్‌యూఐ ద్వారా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టారని తెలిపారు ఎస్సీ, ఎస్టీ, బిసి నేతలకే పిసిసి పీఠం అప్పాచెప్పాలని ఏఐసిసి నిర్ణయించిందిఅని . ఈనేపథ్యంలోనే సామాజిక సమీకరణాలన్నీ మహేశ్‌గౌడ్‌కు కలిసొచ్చాయని. కాంగ్రెస్ పార్టీ అంటే అన్ని వర్గాల వారికీ సుముచిత స్థానం కల్పిస్తుంది అనడానికి నిదర్శనం అన్నారు

# పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం దక్కేదెవరికో...?



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -08(అక్షరం న్యూస్ )**



ఆశల పల్లకిలో.

ముస్తాబాద్ మండలం పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిపై తీవ్ర పోటీ నెలకొంది. మార్కెట్ కమిటీ చైర్మన్ గిరి కోసం ఆశావాహుల్లో రోజురోజుకు ఉత్కంఠ సాగుతూ వస్తుంది
మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులకు ప్రభుత్వం నిర్ణయించిన రిజర్వేషన్ల ప్రకారం ఎస్సీ మహిళ అభ్యర్థిని అంతర్గతంగా ఖరారు చేశారు.కానీ సీనియర్ లు తమకు కూడా కావాలని పెద్ద నేతలను కలిసి వినతిపత్రం అందచేసి అభ్యర్థించడం తో మండల చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుందోనని, అటు ప్రజల్లో, ఇటు ఆశావహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొందిఎమ్మెల్యే హెూదా తర్వాత మంచి ప్రోటోకాల్, హెూదా కలిగిన పదవి ఏదైనా ఉందా అంటే అది మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అని చెప్పక తప్పదు. ఇంతకు ముందు పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా మండలంలోని ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన అక్కరాజు శ్రీనివాస్ వరించగా ప్రభుత్వం మారడం తో కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్ కమిటీ లను రద్దుచేసారు . ప్రస్తుతం ఈ పోస్ట్ ఖాళీగా ఉంది. దీంతో మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు ఆశావాహులు పోటీ పడుతున్నారు
అది నుండి కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉండి సేవలందించిన అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు ధర్నాలు చేస్తూ పార్టీ కోసం నిస్వార్థంగా కృషి చేసిన తమకే మార్కెట్ కమిటీలో పదవులు దక్కుతాయని కింది స్థాయి నాయకులు ఆశల పల్లకిలో ఉంటూ ఎదురు చూస్తున్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి పొన్నం ప్రభాకర్ ,ఆశీర్వాదం ఉన్నవారికే మార్కెట్ కమిటీ, ఇతర నామినేటెడ్ పదవులు దక్కుతాయనే ఇప్పటికే పైరవీలు చేస్తున్నట్లు ప్రజల్లో ప్రచారం సాగుతోంది.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న మార్కెట్ కమిటీ లు ఒకే సారి ప్రకటించాలని ప్రభుత్వం అనుకున్నాప్పటికి కొన్ని మండలలో తీవ్ర స్థాయిలో ఫోటీ నెలకొనడంతో బుజ్జిగించే పనిలో మరింత ఆలస్యం అవుతుంది అని సీనియర్ కాంగ్రెస్ శ్రేణులు అంటున్నారు ఏది ఏమైనా ఇతర నామినేటెడ్ పదవుల నియామకం మరింత ఆలస్యం అయ్యేలా కనిపిస్తోంది.

## ప్రభుత్వంతో మాట్లాడి దళిత బందును మంజూరు చేయండి

**- ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కోరిన దళిత సంఘం నాయకులు**
**- ర్యాలీగా తరలి వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత**




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 08 అక్షరం న్యూస్:**
రెండవవిడత దళిత బంధు నిధులను ప్రభుత్వాన్ని ఒప్పించి ఇప్పించాల్సిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబును రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోకిల మహేష్, మంథని దళిత బంధు సాధన కమిటీ డివిజన్ అధ్యక్షులు ఊట్ల శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు ఆర్లస్వామి, కోశాధికారి గద్దల శంకర్ కోరారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా మంథనిలో మంథని డివిజన్ కమిటీ అధ్యక్షులు ఊట్ల శ్రీనివాస్, డివిజన్ ఉపాధ్యక్షులు ఆర్లస్వామి, కోశాధికారి గద్దల శంకర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నవుల సంపత్ జిల్లా ఉపాధ్యక్షులు వేమునూరి జక్కన్న ఆధ్వర్యంలో రెండో విడత దళిత బంధు లబ్ధిదారుల ముఖ్య సమావేశం నిర్వహించారు. అనంతరం దళిత బంధు లబ్ధిదారులతో కలిసి మంథని డివిజన్ కేంద్రంలో భారీ ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించి అంబేద్కర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి కోకిల మహేష్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో అత్యంత క్రియాశీలకంగా పనిచేసే మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాలన పరిపాలన వ్యవహారాలు మొత్తం శ్రీధర్ బాబు గారే చూస్తున్నారని స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి అనడం అందరికీ తెలిసిందేనని దయచేసి మంథని ప్రాంతంలో గత 45 ఏళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీధర్ బాబు మరియు వారి కుటుంబం ఇక్కడ ఉన్న దళిత కుటుంబాలపై పూర్తిగా అవగాహన ఉంది కాబట్టి దయచేసి రెండో విడత దళిత బంధు పథకం ద్వారా ఎంపికైన 1100 మంది లబ్ధిదారులకు మరియు రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైనటువంటి లక్ష32,000 కుటుంబాలకు వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని రాష్ట్ర మంత్రి మండలి ఒప్పించి నిధులు మంజూరు అయ్యేవిధంగా చొరవ చూపాలని కోయిల మహేష్ కోరారు.గత తొమ్మిది నెలలుగా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వివిధ దఫాలుగా శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపట్టామని వినతి పత్రాలు అందజేశామని ఆఖరికి ప్రజావాణిలో సైతం ఇప్పటికీ వేల దరఖాస్తులను ఇచ్చి ఆకాంక్షను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశామని చెప్పారు దయచేసి శ్రీధర్ బాబు కచ్చితంగా దళిత బంధు నిధులను ఇప్పించే బాధ్యత మీదేనని త్వరలోనే మీరు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి కచ్చితంగా నిధులను విడుదల చేయాలని కోకిల మహేష్ డిమాండ్ చేశారు..త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి దళిత బంధు లబ్ధిదారులతో రాష్ట్ర మంత్రి మండలి ముఖ్యమంత్రి ని బట్టి విక్రమార్క ని అందరినీ కలిసి వినతి పత్రాలు అందజేస్తామని స్పందించినప్పుడు కచ్చితంగా ఇందిరాపార్క్ దగ్గర పదివేల మంది నుండి లక్ష మంది వరకు దళిత బంధు లబ్ధిదారులతో భారీ నిరసన ప్రదర్శనను నిర్వహిస్తామని కోకిల మహేష్ తెలిపారు...ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ ముఖ్య నాయకులు కాదసి తిరుపతి, వివిధ మండలాల నాయకులు అవునూరి రాయలింగు, అంబటి కనకయ్య, చిప్పకుర్తి సత్యనారాయణ, మంథని లక్ష్మణ్, బొడ్డు రాజబాబు, భూతల మధుకర్, తిరుపతి రామిళ్ళ కిరణ్ ఇటుకల వెంకటేష్ గుడిసెల లింగస్వామి అక్కపాక సమ్మయ్య గద్దల ఓదెలు గడిపెల్లి శ్రీనివాస్ దాసరి రామస్వామి మహిళలు దళిత బంధు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# మట్టి విగ్రహాలనే పూజించండి పర్యావరణాన్ని కాపాడండి

### - ఆర్.జి 3 జిఎంలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 08 అక్షరం న్యూస్:**
మట్టి వినాయక విగ్రహాలను పూజిస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై కాలనీ వాసులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పరిసర గ్రామాల ప్రజల కోసం ఎన్నో సామాజిక, పర్యావరణ హిత కార్యక్రమాలు చేపడుతుందన్నారు. దానిలో భాగంగానే గత కొద్ది సంవత్సరాలుగా పరిసర గ్రామాల ప్రజలకు వినాయక చవితి పండగను పురస్కరించుకుని ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తుందన్నారు. సింగరేణి సంస్థ మరియు తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, రామగుండం ప్రాంతీయ కార్యాలయం వారి సంయుక్త ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కృత్రిమ రసాయన పదార్థాలతో తయారుచేసిన వినాయక విగ్రహాలు జల కాలుష్యానికి దారి తీస్తాయని, కావున అందరూ కూడా మట్టితో తయారైన వినాయక విగ్రహాలనే పూజిస్తూ భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రులను ఘనంగా జరుపుకోవాలన్నారు. అందరికీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.జి-3 ఏరియా సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర రావు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటుజిఎం జి.రఘుపతి, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ ఎస్.ఇ. ఎన్.రామకృష్ణ, డి.వై పి.ఎం గుర్రం శ్రీహరి తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షాలతో కూలిన ఇండ్లు

**సందర్శించిన కాంగ్రెస్ నాయకులు దీటి నర్సింలు**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -08(అక్షరం న్యూస్ )**
శనివారం ముస్తాబాద్ మండల ము లో రాత్రి కురిసిన వర్షాలకు పోతుగల్ గ్రామంలోని ఎస్సి కాలనీలో మారిగాని పర్శరాములుకు చెందిన ఇళ్ళు ముస్తాబాద్ మండల కేంద్రంలోని కొల్లూరు నాగరాజుకు చెందిన ఇల్లువెంకట్రావు పల్లి గ్రామానికి చెందిన బోయినిపల్లి ఆనందరారావు ఇళ్ళు పాక్షికంగా దెబ్బతిన్నాయి .ఈ ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు దీటి నర్సింలు పరశీలించారు ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లలో ఉండరాదని సూచించారు.ఈ సందర్భంగా కూలిపోయిన బాధితుల ఇండ్ల వివరాలను మండల అధికారులకు తెలిపారు. విషయం తెలుసుకున్న అధికారులు బాధితుల ఇండ్ల వివరాలను నమోదు చేసి నష్టపరిహారం అంచనా వేసి ఉన్నత అధికారులకు నివేదిక పంపించామని అన్నారు



# సున్నం చెరువులో హైడ్రా దెబ్బ! -బోరుమన్న బాధితులు..



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 8 అక్షరం ప్రతినిధి**
మాదాపూర్ డివిజన్ పరిధిలో గల సున్నం చెరువులో హైడ్రా ఆధ్వర్యంలో అక్రమ కట్టడాలు కూల్చివేత..హైడ్రా దూకుడు బ్రేకుల్లేని బండిలా దూసుకుపోతోంది. చెరువులు ఆక్రమణ జరిగింది అని భావిస్తే.. కూల్చేయాలి ఇదీ ప్రస్తుతం హైడ్రా లెక్క, సున్నం చెరువు ఒకప్పుడు 26 ఎకరాలు ఇప్పుడు 5 ఎకరాలు. దీనిపై హైడ్రా కన్ను పడింది. ఆక్రమణలే లక్ష్యంగా అక్రమ కట్టడాలను కూల్చేస్తున్న హైడ్రా తాజాగా ఇక్కడ కూడా ప్రతాపం చూపింది. నిన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించిన తర్వాత రోజే కూల్చివేతలు మొదలయ్యాయి. సున్నం చెరువును ఆక్రమించి ఎఫ్ టీఎల్ పరిధిలో నిర్మించిన భారీ భవనంతోపాటు, రేకుల షెడ్డులను కూల్చేశారు. అయితే కూల్చివేత సమయంలో సున్నం చెరువు వద్ద హైడ్రామా నెలకొంది. తాము కొనుగోలు చేసిన తరువాత మాత్రమే భవనం నిర్మించామని, ఎందుకు కూల్చేస్తున్నారంటూ బాధితులు బోరున విలపించారు. హైడ్రా బుల్డోజర్ ను అడ్డుకునే ప్రయత్నం చేసారు.

26 ఎకరాలకు ఆరు ఎకరాలు మిగిలింది... బోరబండలోని సున్నం చెరువు 26 ఎకరాల విస్తీర్ణంలో సర్వే నెంబర్ 12,13,14,16 లో విస్తరించి ఉంది. ఇందులో ఎఫ్ ఎల్ పరిధిలో పదిహేను ఇకరాల ఇరవై గుంటలు ఉంది. మిగతా 11 ఎకరాలు బఫర్ జోన్ పరిధిలో ఉంది. నిబంధనల ప్రకారం 26 ఏకరాల చెరువు విస్తీర్ణంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదు. తాత్కాలికంగా లేదా శాశ్వతంగా ఎటువంటి నిర్మాణాలు చేపట్టినా అవి చట్టవిరుద్ధం. ఏ సమయంలోనైనా కూల్చివేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. ఈ విషయం తెలిసినా కొందరు చెరువును ఇష్టానుసారం ఆక్రమించేశారు. ఎంతలా అంటే ప్రస్తుతం సున్నపు చెరువు విస్తీర్ణం పట్టుమని ఆరు ఎకరాలు కూడా లేని పరిస్థితి. ఇరవై ఎకరాల చెరువు స్థలం కబ్జాజరిగిందనే ఆరోపణల నేపథ్యంలో హైడ్రా యాక్షన్ మొదలుపెట్టింది. సున్నపు చెరువు ఎఫ్ టీఎల్ పరిధిలో నిర్మాణంలో ఉన్న జీ ప్లస్ ఫోర్ భవనం కూల్చివేత సమయంలో ఉద్రిక్తత నెలకొంది. భవనం యజమానులు నాగేందర్, రాధా ఇద్దరు కూల్చివేతలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. మా భవనం నిర్మాణానికి అన్ని అనుమతులు ఉన్నాయి. స్థలం కూడా కొనుగోలు చేసిన తరువాతనే భవనం నిర్మించాము అంటూ బోరున విలపించారు. నాగేందర్ బుల్డోజర్ లకు అడ్డుగా వెళ్లడంతో బలవంతంగా చేతులపై ఎత్తుకుంటూ కూల్చివేత ప్రాంతం నుంచి పంపించివేశారు పోలీసులు. రాధ ఒక్కసారిగా ఏడుస్తూ ఇదేం అన్యాయం అంటూ లబోదిబో మంటూ హైడ్రా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. సర్వే చేయలేదు, కనీసం నోటీసులు కూడా ఇవ్వలేదు. మేము ఇప్పటికే కోర్టుకు వెళ్లాం.. అక్రమం అయితే కూల్చేయొచ్చు. కానీ ఇలా దారుణంగా, దౌర్జన్యంగా కూల్చేస్తారా అంటూ హైడ్రా తీరుపై మండిపడ్డారు. కూల్చివేతలను అడ్డుకునే ప్రయత్నం చేసిన రాధను సైతం బలవంతంగా అక్కడినుండి పంపించివేశారు పోలీసులు. ఇలా జరిగిన కొద్దిక్షణాల్లో అక్కడే ఉన్న రేకులు షెడ్లలో నివసించే జనం ఒక్కసారిగా రోడ్డెక్కారు. మా ఇళ్లు కూల్చేస్తున్నారంటూ ఆగ్రహంతో ఊగిపోయారు. ఇద్దరు మహిళలు, ఓ వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకున్నారు. అయినా పోలీసులు వారిని చెదరగొట్టారు.

### పాత పెల్లి ఎల్లయ్య ఆధ్వర్యంలో

## 46 డివిజన్ గణపతి మండపం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
గోదావరిఖని 46 డివిజన్ ద్వారకా నగర్ లో పాతిపల్లి ఎల్లయ్య ఆధ్వర్యంలో ఆదివారం గణపతి మండపంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ వసులు భక్తులతో కలిసి ఆయన ఈ పూజలో పాల్గొన్నారు. అనంతరం అని జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఆయన భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ డివిజన్లో పర్యటిస్తూ పలు వినాయక మండపాలను సందర్శించారు. గణనాథుని కరుణతో ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలు,సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రామగుండం నియోజకవర్గం లో పంటలు పండి రైతులు ఆనందంగా ఉండాలని ఆ గణేష్ మహారాజుని వేడుకున్నారు. కార్యక్రమంలో పాత పెల్లి ఎల్లయ్య బొంతల రాజేష్ భక్తులు ,కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

### రామగుండం నియోజకవర్గం అభివృద్ధిలో బొజ్జ గణపయ్య ఆశీస్సులు ఉండాలి -ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్లి

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖని గాంధీనగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోని రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రతిష్ఠించిన వినాయక మండపంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ దంపతులు పూజలకు హాజరయ్యారు. .ఈ మేరకు ఎమ్మెల్యే దంపతులు గణేశుని వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. గణేష్ ని దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని రామగుండం నియోజకవర్గం లోని పంటలు పండి రైతులు ఆనందంగా ఉండాలని వేడుకున్నారు. ఈ ప్రాంత అభివృద్ధి లో నిత్యం అ భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరడం జరిగింది అలాగే ప్రజలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని పేర్కొన్నారు.



## వినాయక మండపాలను ఆకస్మికంగా సందర్శించిన సీపీ .. .

### వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు అమర్చండి



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
వినాయక చవితి సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆదివారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆకస్మికంగా పరిశీలించి, తగు సూచనలు, జాగ్రత్తలు చెప్పారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలను సీపీ స్వయంగా సందర్శించి, నిర్వాహకులతో మాట్లాడి అనుమతులకు లోబడి పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా వ్యవహరించరాదని, విద్యుదీకరణ జాగ్రత్తగా చేపట్టాలని, మండపాల వద్ద నిర్వాహకులు 24లి7 అందుబాటులో ఉండాలని, మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, పోలీస్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, పెట్రో కార్, బ్లూ క్లోట్స్ సిబ్బంది, అధికారులు, 24లి7 పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది అన్నారు. భక్తికి సంబంధించిన పాటలే ఉండాలి తప్ప ఇతర మతాల వారిని, ఇతర వ్యక్తులను ఇబ్బంది పెట్టే విధంగా, కించపరిచే విధంగా, లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే విధంగా ఎలాంటి గొడవలు జరిగిన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఏమైనా అనుకోని సంఘటనలు జరిగితే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు.సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ రమేష్, గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి పాల్గొన్నారు.

## నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
భవిష్యత్ తరాలకు పర్యావరణాన్ని స్థానిక రామగుండం కార్పొరేషన్ 8వ డివిజన్ గంగానగర్ నందు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి నాయకులు నాగుల శివకుమార్ ఆధ్వర్యంలో డివిజన్ ప్రజలకు ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ముఖ్య అతిథిగా హాజరై డివిజన్ ప్రజలకు మట్టి వినాయకులను స్థానికులకు అందజేశారు. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ " ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, పీఓపీ వినాయక విగ్రహాల వాడకాన్ని తగ్గించి, ఈకో ఫ్రెండ్లీ గణపతులనే పూజించాలని, ప్రజలు మట్టి వినాయకులను పూజించి జలకాలుష్యం కాకుండా భాద్యత తీసుకోవాలని" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర, జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, నాగుల శివకుమార్, మొలుగూరి మహేష్, గుల్లపల్లి రాజ్ కుమార్, కుమ్మరి నాగార్జున, సుందిళ్ల సూర్య, మహ్మద్ అబ్బు, జాడి భరత్, సూర్యమహదేవ్, బండ గోపిచంద్, లతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## గ్రామ గ్రామాన కొలువుదీరిన బొజ్జ గణపయ్యలు భక్తిశ్రద్ధలతో పూజలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 08 అక్షరం న్యూస్:**
మండల వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలను ప్రజలు శనివారం వాడవాడలా వినాయకున్ని నిలుపుకొని వేడుకలను ఘనంగా జరుపుతున్నారు. ఒక్కో గ్రామంలో సుమారు 2 నుండి వరకు10 గణనాధులను ఏర్పాటు చేసుకున్నారు. . ఈసారి రంగుల వినాయకుల ఏర్పాటు ప్రత్యేకతను సంతరించుకుంది చాలా ప్రదేశాల్లో అవగాహన చేసిన కమిటీలు ఈసారి ప్యారీస్ విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారు . ఇప్పటికే పోలీసు శాఖ ఆధ్వర్యంలో మండప కమిటీలకు ఎస్ ఐ, సి ఐ లు సలహాలు సూచనలు చేసారు..అలాగే తొమ్మిది రోజులపాటు నిత్యం పూజలు నిర్వహించి అనంతరం గణేశ నిమజ్జనాన్ని చేయడం జరుగుతుంది. అలాగే మహిళలు భారీ ఎత్తున హాజరై పూజలను నిర్వహించారు. మండలంలో సుమారు 100కు పైచిలుకు గణేశులను ప్రతిష్టింపజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు గ్రామాలకు పోలీసులను ఇంచార్జిలుగా రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ నియమించారు. గణేశుల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ కమిటీ వారు చూసుకోవాలని కోరారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం.! పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 8 అక్షరం ప్రతినిధి**
మియాపూర్ డివిజన్ ప్రజలకు వినాయక చవితి పర్వదినం శు భాకాంక్షలు తెలియజేసిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్. డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలోని ప్రజాపతి ఎలైట్స్ అపార్ట్మెంట్స్, లక్ష్మి షెఫర్ అపార్ట్మెంట్స్, దత్త సాయి నగర్ కాలనీ, మియాపూర్ విలేజ్ ల లో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక మండపల వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమలలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు అసోసియేషన్ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జేరిపేటి రామరాజు, తిమ్మరాజు, ప్రజాపతి ఎలైట్స్ అపార్ట్మెంట్స్, లక్ష్మి షెఫర్ అపార్ట్మెంట్స్, అసోసియేషన్ సభ్యులు కిషోర్, హరి కృష్ణ, చంద్రమౌళి, నాయుడు, హరిబాబు, చక్రి, శివ,%ఎ%దత్త సాయి కాలనీ వాసులు. రవికృష్ణ, రాంబాబు, శంబాబు, వీరాంజనేయులు, దుర్గారావు, రంగనాయకులు, మారుతి, నాగరాజ్, మహమ్మద్ ఖాజా, మారుతి రావు, మియాపూర్ విలేజ్ వాసులు రాజు, శేఖర్, సాయి, స్వామి, రవి, గిరి, మహేష్, శ్రీకాంత్, బాబూరావు, సాయిరాం మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాన్ని తలపించే వినాయక మండపం



**జనగామ జిల్లా/ రఘునాధపల్లి /(అక్షరం న్యూస్) సెప్టెంబర్ 08:**
మండలకేంద్రంలోని బ్యాంక్ స్ట్రీట్ యూత్ ఆధ్వర్యంలో1992 నుండి ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు, తీరొక్క నైవేద్యాలతో స్వామికి పూజ చేస్తారు. స్వామికి పూజలు, అలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తారు. ఆలయానికి వెళ్లిన అను భూతిని కలిగిస్తుంది,గత33ఏళ్లుగా ఇక్కడ నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నారు. తొమ్మిది రోజుల పాటు తీరొక్క నైవేద్యాలతో స్వామికి పూజ చేస్తారు. స్వామికి పూజలు, అలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తారు, బ్యాంక్ స్ట్రీట్ లో ఏర్పాటుచేసిన గణనాధునికి ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు

## సంఘం అభివృద్ధిలోకి వచ్చేలా కృషి చేయాలి...

**తిమ్మాపూర్ మాజీ జడ్పిటీసి ఉల్లెంగుల పద్మ**
**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 08 (అక్షరం న్యూస్)**
సంఘటిత నిర్ణయాలు తీసుకుంటూ సంఘం అభివృద్ధిలోకి వచ్చేలా కృషి చేయాలని తిమ్మాపూర్ మండల మాజీ జడ్పిటీసి ఉల్లెంగుల పద్మ సూచించారు.మహాత్మానగర్ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా ఆదివారం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్నటువంటి మాజీ జడ్పిటీసి మాట్లాడుతూ సమాజంలో విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేకమైన గౌరవం ఉందని పేర్కొన్నారు.ఆ గౌరవాన్ని కాపాడుకునే విదంగా సభ్యులు నడుచుకోవాలని కోరారు.ప్రభుత్వాలు కల్పించే వివిధ పథకాలను వినియోగించుకొని వృత్తి లో నైపుణ్యాలను పెంచుకోవాలని తెలిపారు.నూతనంగా ఏర్పాటైన సంఘం అధ్యక్షులు కనపర్తి ప్రకాష్,ప్రధాన కార్యదర్శి చిలుముల వెంకటేశ్వర్లు తో పాటుగా నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలుపుతూ మాజీ జడ్పిటీసి శాలువాలతో సన్మానం చేసారు.సంఘం సలహాదారులు కనపర్తి రమేష్,దుర్సెట్టి ఆంజనేయులు,రావుల సత్యనారాయణ,న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి,వంగళ చక్రపాణి, దుర్సెట్టి నర్సింహచారి,మురళి,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ముంపు ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్

## చేపట్టే సిబ్బందికి లైఫ్ జాకెట్లు, స్పీకర్లు

## జిల్లా అటవీ అధికారి ఛాంబర్‌లో పంపిణీ...



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్)**

ముంపు ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ అన్నారు. ఆదివారం జిల్లా అటవీ అధికారి ముంపు ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టే సిబ్బందికి లైఫ్ జాకెట్లు, స్పీకర్లు జిల్లా అటవీ అధికారి ఛాంబర్ లో పంపిణీ చేశారు. విధుల్లో అప్రమత్తంగా ఉంటూ, బాధలో ఉన్న ముంపు బాధితులకు మేమున్నాం అంటూ రక్షణ కల్పించి, వారిలో మనోస్థైర్యం నింపాలని అటవీ అధికారి ఈ సందర్భంగా తెలిపారు.

# గణేష్ ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న.. తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబురు దయాకర్ రెడ్డి

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్)**



తిరుమలయపాలెం గ్రామంలో గణేశుని ఉత్సవాల సందర్భంగా ఆదివారం బాబా యూత్ ఆధ్వర్యంలో బ్రహ్మాండమైన అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ పాల్గొని అక్కడ ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబా యూత్ కమిటీ గ్రామ నాయకులు తాటికొండ కిరణ్, పోట్ల ప్రవీణ్, పర్వతనేని నాగులు, కొల్లిచల్లం వెంకటేశ్వర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో ముంబై గణపతి

## భద్రాద్రి కా మహారాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 8/ అక్షరం న్యూస్ :**

డాక్టర్ ఆర్ నాగేశ్వర్ రావు వీధి ఆశ నగర్ కాలనీ నందు ద్వితీయ సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించడం జరిగింది. భద్రాద్రి క మహారాజ్ కమిటీ వారి ఆధ్వర్యంలో లాల్బాయుగచ రాజా విగ్రహాన్ని ముంబై నుంచి భద్రాచలం కు తెప్పించడం జరిగింది. ఈ విగ్రహం ముంబై మరియు భద్రాచలం మాత్రమే ఉంటుంది.రెండు తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ ఇటువంటి విగ్రహం లేదు. ఈ యొక్క లాల్బాయుగచ రాజా విగ్రహం ఖరీదు రెండు లక్షలు. భద్రాద్రి కా మహారాజ్ ఆగమనం కార్యక్రమంలో భద్రచలం ఏ.ఎస్పి అంకిత్ కుమార్ పాల్గొని వారి చేతుల మీదుగా విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. తదుపరి భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు దంపతులు పూజ కార్యక్రమంలో పాల్గొని అఖండ దీపారాధన మరియు పూజ చేశారు. అనంతరం నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు.

# మార్కండేయనగర్‌లో ఘనంగా గణనాథుని ఉత్సవాలు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 08 / అక్షరం న్యూస్ :**

అంగరంగ వైభవంగా వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మైలార్ దేవ్ పల్లి పరిధిలోని మార్కండేయ నగర్ లో నవోదయ యూత్, ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకునికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా యూత్ అధ్యక్షులు కోట పవన్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ..గణేశ్? నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ ఉత్సాహంగా, భక్తిపరంగా జరుపుకోవాలని తెలిపారు. గణనాథుని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి భాధ్యత

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 7/ అక్షరం న్యూస్ :**



మట్టి గణపతిని పూజిద్దాం పర్యా వరణాన్ని కాపాడాలని రాబోయే భావి తరాలకు ఉజ్వల భవిష్యత్ అందించాలనేదే ముఖ్య ఉద్దేశం అని 9ఎక్స్ప్రెస్ న్యూస్ టీం అధ్వర్యంలో మట్టి గణనా థుని విగ్రహాలను ఉచిత పంపిణీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ సెంటర్ నందు వినాయక చవితి సందర్భంగా 1000 మట్టి విగ్రహాలను పంచుతూ పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ భక్తులు పర్యావరణ పరిరక్షణకై మట్టితో తయారు చేసిన విగ్రహాలకు పూజ కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతూ 9ఎక్స్ప్రెస్ న్యూస్ టీం నేతృత్వంలో ప్రత్యేకంగా మట్టితో తయారుచేసిన గణనాథుని విగ్రహాలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకై తోడ్పడుతున్న 9ఎక్స్ప్రెస్ న్యూస్ మీడియా బృందానికి భద్రాచలం పట్టణ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సమాజ సేవ సంఘ కర్త జిందా, జర్నలిస్టులు లక్ష్మీకాంత్, రవికుమార్, తమ్మల్ల రాజేష్, పుష్పగిరి తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం పనులతో రోడ్ల కుంగుబాటు

## – చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనం – ఇష్టానుసారంగా నిర్మాణాలను చేపట్టిన కాంట్రాక్టర్

## – సమస్య పట్టని స్థానిక కౌన్సిలర్– చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 08 / అక్షరం న్యూస్ :**



మణికొండ మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలమవుతున్నారు. చేసేదే అంతంత అభివృద్ధి.. ఆ అభివృద్ధిలోనూ నాసిరకం పనులను చేపట్టి ముగించేస్తున్నారు. దీంతో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం.. రోజులు గడవక ముందే బయటపడుతుంది. ఈ విషయంపై అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడమే ప్రధానంగా కారణమని స్థానికులు మండిపడుతున్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లేకుండా పనులను నిర్వహించి పూర్తి చేశామా చూడండి అన్న చందంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్నారు. దీంతో పనులు పూర్తయిన రోజుల వ్యవధిలోనే పనుల నిర్వాకం బయటపడుతుంది. నాసిరకంతో చేపట్టిన పనుల కారణంగా చేసిన అభివృద్ధి బూడిదలో పోసిన పన్నీరు చందంగా తయారయింది. వివరాల ప్రకారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ నగర్ లో రోడ్డు కృంగిపోయింది. నాసిరకంగా పనులు నిర్వహించడంతో ఈ రోడ్డు కుంగిందని స్థానికులు మండిపడుతున్నారు. నిరంతరం పర్యవేక్షించాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతో రోడ్డు కుంగిపోయి దర్శనమిస్తుంది. ఈ రోడ్డు గత రెండు నెలలుగా రెండుసార్లు కూంగిపోవడమే అధికారుల, కాంట్రాక్టర్ల పనితీరుకు అద్దం పడుతుందని స్థానికులు మండిపడుతున్నారు. నాసిరకం పనులు చేపట్టి కమీషన్లకు కక్కుర్తి పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనుల్లో కమిషన్ల కోసం నాణ్యతను గాలికి వదిలేయడంతో ఇలాంటి రోడ్లు కుంగిపోయి ప్రమాదాలకు గురి చేస్తున్నాయని స్థానికులు అంటున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు పరిష్కరించకుండా నాణ్యతను గాలికి వదిలేయడంతో ఫలితాలను ప్రజలు అనుభవిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి కుంగిపోయిన రోడ్డును పునర్ నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.కాసుల కక్కుర్తి తో…మణికొండ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతను అధికారులు గాలికి వదిలేస్తున్నారు. కాంట్రాక్టర్లకు పనులను అప్పగించిన తర్వాత పర్యవేక్షించకుండా గాలికి వదిలేస్తున్నారు. దీంతో కాంట్రాక్టర్ తనకు నచ్చిన విధంగా పనులను చేపట్టి చేతులు దులుపుకుంటున్నాడు. నాసిరకం పనుల కారణంగా తర్వాత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇలా చేపట్టే అభివృద్ధి పనుల కారణంగా లక్షల్లో ప్రజాధనం వృధా కావడమే కాకుండా కాంట్రాక్టర్లు జేబులు నింపుకుంటున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు చర్యలు తీసుకోకుండా ఉండడం పట్ల ప్రజలు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజా పోరటాలను బలోపేతం చేయడమే కామ్రేడ్ టి.వి.ఆర్.చంద్రంకు మనమిచ్చే ఘన నివాళి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 8/ అక్షరం న్యూస్ :**

సమస్యలపై ప్రజలను కదిలించి ప్రజా పోరాటాలను బలోపేతం చేయటమే అమరజీవి కామ్రేడ్ టీ. వి. ఆర్. చంద్రం కు మనమిచ్చే ఘన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. కామ్రేడ్ టీ. వి. ఆర్. చంద్రం గారి 28వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం. బి.నర్సారెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన చిత్ర పటానికి మచ్చా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు యం. వి. యస్. నారాయణ లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో మచ్చా వెంకటేశ్వర్లు మాట్లడుతూ భద్రాచలం డివిజన్ లో కమునిస్ట్ పార్టీ ఏర్పాటు చేసిన ప్రధమ శాఖ కు ఆయన సెక్రటరీ గా వున్నారని అన్నారు. భద్రాచలం డివిజన్ సిపిఎం కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించి భద్రాచలం డివిజన్ సిపిఎం నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. నిజాయితీ, నిరాడంబరతకు నిలువుటెత్తు రూపం కామ్రేడ్ టీవీ ఆర్ చంద్రం అని కొనియాడారు. నాడు ఇందిరా గాంధీ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ పెట్టిన సందర్భంలో కామ్రేడ్ టీవిఆర్ చంద్ర%శీ%, కామ్రేడ్ బండారు చందర్ రావు లను కనిపిస్తే కాల్చివేత ఆదేశాలు జారీ చేశారని అన్నారు. రహస్య జీవితాన్ని గడిపారనిఅన్నారు.అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజా ఉద్యమాన్ని నిర్మించే దానిలో ఆయన కీలకంగా పని చేశారని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలను బలోపేతం చేయడమే కామ్రేడ్ టి.వి.ఆర్ చంద్రం కు మనమిచ్చే ఘన నివాళి అని ఆయన అన్నారు. ఇంకా పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు బండారు శరత్ బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, పట్టణ కమిటీ సభ్యులు నకిరేకంటి నాగరాజు, కుంజా శ్రీనివాస్, సంద్ర భూపేంద్ర, అన్వేష్,రాయల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శ్రమించాలి

## - మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 08 / అక్షరం న్యూస్ :**



రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్షిప్ సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సబితా ఇంద్రారెడ్డి తో పాటు రాష్ట్ర యువ నాయకులు, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యం కాని హామీలను ఇచ్చి ఇప్పుడు హామీలను నిర్వీర్యం చేసే పని పెట్టుకుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 8 నెలల్లో తిరోగమనంలోకి రాష్ట్రం వెళ్లిందని మండిపడ్డారు. అభివృద్ధిని కాంక్షించిన బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఆరోపణలను ఎదుర్కోలేక ఎదురుదాడికి దిగడం తగదన్నారు. చెప్పింది కొండంత.. చేసేది గోరంత అన్న చందంగా కాంగ్రెస్ పాలన సాగుతుందని అన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను అభివృద్ధిలో వెనకకు నెట్టేసిందని అన్నారు. ప్రపంచంలో ఉన్న ప్రముఖ వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు ఎక్కడ పెట్టుబడి పెట్టాలని ఆలోచన వచ్చినప్పుడు కనపడే ప్రదేశం హైదరాబాద్ తెలంగాణ ఉండేదని అట్లాంటి పరిస్థితి నుంచి నేడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి నో డూయింగ్ బిజినెస్ అన్న లైన్ కి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువెళ్లిందన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో కుదేలై మళ్లీ ఎప్పుడు కేసీఆర్ అధికారంలోకి వస్తాడని ప్రజలు వేయికళ్లతో వేచి చూస్తున్నారన్నారు. అభివృద్ధి చేయడం చేతకాక సంక్షేమ పథకాలు అమలు పరుచక ప్రజల దృష్టి మరల్చడానికి హైడ్రా పేరుతో ఒక కొత్త స్టంట్ మొదలుపెట్టారని యువ నాయకుడు కార్తీక్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాజేంద్రనగర్ అసెంబ్లీ సెగ్మెంట్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి పునర్ వైభవం తీసుకొచ్చే విధంగా పూర్తిస్థాయిలో పనిచేస్తామని చెప్పారు. కార్యకర్తలు అధైర్య పడవలసిన పనిలేదని సమస్య ఉందని ఎప్పుడు పిలిచినా తప్పకుండా స్పందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా సీతారాం ధూళిపాలను నియమిస్తూ ఇంద్రారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తల్లి పై గీతంతో ప్రారంభమై చిన్నారి నృత్య కార్యక్రమంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి ప్రతిమను పూజించండి పర్యావరణాన్ని రక్షించండి

## చిట్టినీడు రామలింగేశ్వరరావు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ





**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 8 /అక్షరం న్యూస్ :**

మట్టి గణపతులను పూజించి పర్యావరణ రక్షించాలని లైన్స్ క్లబ్ భద్రాచలం అధ్యక్షులు రామలింగేశ్వర రావు పిలుపునిచ్చారు. శనివారం పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త కొండిశెట్టి రాము ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ భద్రాచలం అధ్యక్షులు రామలింగేశ్వర మాట్లాడుతూ అందం కోసం ఆకర్షవంతంగా ఉండాలని రాష్ట్ర ఫర్ తయారైన గణపతులను నీటిలో నిమజ్జనం చేయటం వల్ల గోదావరి లాంటి జీవనాయితులు సైతం కలుషితమవుతున్నాయని అన్నారు. ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పర్యావరణ రక్షించాలన్న లక్ష్యంతో కొన్ని శెట్టి రాము మట్టి ప్రతిమలను పంచడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భీమవరపు వెంకటరెడ్డి కొండిశెట్టి సత్యనారాయణ గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఉమా శంకర్ నాయుడు లైన్స్ క్లబ్ సభ్యులు సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

### మున్సిపల్ చైర్ పర్సన్ చైర్ పర్సన్ దాసరి మమత రెడ్డి




**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 06 అక్షరం న్యూస్**

గణపతి నవరాత్రులను పురస్కరించుకొని పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శుక్రవారం మినీ ట్యాంక్ బండ్ ఎల్లమ్మ చెరువు పైన చైర్ పర్సన్ కమిషనర్ మరియు కౌన్సిలర్ల చేతుల మీదుగా మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మట్టి గణపతుల నిమజ్జనం ద్వార చెరువులో ఉన్నటువంటి మత్స్య సంపద మరియు జలచరాలను కాపాడాలని అలాగే భూగర్భ జలాలు అడుగంటకుండా ఉంటాయని అన్నారు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని అందుకే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈచక్కటి కార్యక్రమంలో మమ్మల్ని అలాగే కౌన్సిల్ సభ్యులను భాగస్వామ్యం చేసినందుకు కమిషనర్ కి మరియు వారి సిబ్బందికి మరియు మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ పెద్దపల్లి పట్టణ ప్రజలకు ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఆపదలో అండగా హెల్పింగ్ హాండ్స్ సేవ కొమరం భీం యువసేన

### జర్నలిస్టు జనగామ నిరంజన్ కుటుంబానికీ 50 కిలోల బియ్యం అందజేత




**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 06 అక్షరం న్యూస్**

ఏ కష్టం వచ్చిన మేమున్నామంటూ అదుకుంటున్నారు ఆపదలో ఎంతో మందికి అండగా నిలుస్తున్నారు హెల్పింగ్ హాండ్స్ సేవ కొమరం భీం యువసేన పెద్దపల్లిలోని 26 వార్డు కమాన్ వాడలో గల జనగామ ఉమా భర్త జనగామ నిరంజన్ రిపోర్టర్ అనారోగ్య వలన రెండు సంవత్సరాల క్రితం మరణించగా వీరి కుటుంబ ఆర్థిక పరిస్థితుల తెలుసుకొని బాలేనందున అదే వార్డులో ఉన్న హెల్పింగ్ హాండ్స్ సేవా యూత్ పెద్దపల్లి అధ్యక్షులు కుక్క శ్రావణ్ కుమార్ మరియు కొమరం భీమ్ యువసేన అధ్యక్షులు కుక్క విక్రం వార్డులోని యూత్ సభ్యులందరూ కలిసి అండగా మేముంటామని ముందుకు వచ్చి 50 కిలోల రైస్ బ్యాగులు ఇవ్వడం జరిగింది ఇదే కాకుండా తమ కుటుంబానికి ఏ ఆపద వచ్చినా తమ వంతు బాధ్యతగా సహాయం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పెర్క ప్రేమ్ కుక్క అభినవ్ పెర్క శివ విజ్ఞాన్ జనగామ శ్రీధర్ ప్రణయ్ భాస్కర్ విజయ్ శ్రావణ్ శ్రీకాంత్ సుమన్ సిద్దు తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ హిత మట్టి వినాయకులను పూజిద్దాం. ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

### ఉస్తేం లక్ష్మీనారాయణ



**సుల్తానాబాద్,(పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 08, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పూసాలలో లక్ష్మీనారాయణ కిరాణం వద్ద వినాయక చవితిను పురస్కరించుకొని శనివారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ ఉస్తెం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నూట పదహారు ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ,కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ వేగోళం అబ్బయ్య గౌడ్ చేతుల మీదుగా అందచేసారు. ఈ సంధర్బంగా మాట్లాడుతూ మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని, మట్టి గణపతులు నిమజ్జనం ద్వారా చెరువులోని మత్స్య సంపద జలచారాలను కాపాడిన వారమవుతాని భూగర్భ జలాలు అడుగంటకుండా ఉంటాయని అన్నారు. రంగులతో రసాయనలు కెమికల్స్ తో కూడిన గణపతులను పూజిస్తూ నీటిలో నిమజ్జనం చేయడం వల్ల ఎన్నో జీవుల మరణానికి కారణం అవుతామని, అన్నారు, దీనివల్ల పర్యావరణానికి హాని కలిగించకూడదని ఉద్దేశంతో ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ వేగోళం అబ్బయ్య గౌడ్,ఉస్తేం లక్ష్మీనారాయణ, చొప్పరి లక్ష్మిరాజం, ఉస్తేం శ్రీనివాస్, కోయ్యడ రమేష్, శంకర్ గౌడ్,చొప్పరి సుమన్,ఉస్తేం శివప్రసాద్, ప్రసన్న, ఉమా,దాడి యశ్వంత్, సృజన్ ప్రసాద్, అరుణ్, సంతోష్, అశ్విత్, లక్కీతదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 08 అక్షరం న్యూస్**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం రోజున పెద్దపల్లి పరిధిలోని రంగంపల్లి మరియు పట్టణంలోని వినయక మండపాలను సందర్శించి ఆ విగ్నేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అనంతరం అన్నదాన కార్యక్రమాలల్లో పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు సుఖశాంతులతో ఆరోగ్యంతో సుభిక్షంగా ఉండాలని కోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను వినయక మండపల కమిటీ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు పలు వినాయక మండపల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీ మహిళపై లైంగికదాడి చేసిన వ్యక్తని కఠినంగా శిక్షించాలి

## సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్



**జ్యోతి నగర్, సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**

ఇటీవల ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఆదివాసీ మహిళపై లైంగిక దాడి జరిపి హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కఠినంగా శిక్షించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎన్టీపీసీ ఎఫ్సీఐ కూడలిలో నేతకాని సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు కామర ప్రకాష్, సమతా సైనిక దళ్ ఎన్టిపిసి అధ్యక్షులు చీమల ఆనంద్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్నా కనీసం ఆదివాసుల, దళితుల మాన ప్రాణాలకు ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించలేక పోతున్నాయని ఆవేదన చెందారు. నిత్యం ఆదివాసులపై, దళితులపై, మహిళలపై అనేక దాడులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నా అరికట్టడంలో ఈ పాలకులు, పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలమవుతున్నారని ఆరోపించారు. బాధితురాలికి సత్వర వైద్యం అందించడంతో పాటు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి కమిటీ సభ్యులు చీమల ఆనంద్, కుమ్మరి యువరాజ్, చీదురు వసంతరావు, మాధుర వేణి మధు, దొడ్డే శ్రీనివాస వర్మ, జిమ్మిడి అశోక్, రాకం శ్రీనివాస్, జిమ్మిడి శాంతి కుమార్, దూట అరుణ్ కుమార్, బాబురావు, నేతకాని సంఘం రామగుండం కార్పొరేషన్ సభ్యులు , పేగ శ్రీనివాస్, కుమ్మరి మల్లేష్, మానుగు కొమరయ్య కామెర పద్మ, తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ రహిత మట్టి గణపతులనే పూజించండి

### పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు




**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 06 అక్షరం న్యూస్**

వినాయక చవితి పండుగను ప్రకృతికి పర్యావరణానికి హాని కలుగని విదంగా మట్టి గణపతులను పూజిస్తూ జరుపుకోవాలని పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు ప్రజలను కోరారు లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి మరియు లయన్స్ క్లబ్ అఫ్ రంగనాయక ఆధ్వర్యంలో శ్రీనిధి చిట్ ఫండ్స్ వారి ఆర్థిక సహకారంతో 200 మట్టి గణపతి విగ్రహాల పంపిణి కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు దేశవ్యాప్తంగా ప్రజలంతా ఎంతో భక్తి శ్రద్దలతో గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటారని ఇలాంటి గొప్ప పండుగను ప్రకృతికి పర్యావరణానికి హాని కలుగని విదంగా జరుపుకోవడం ద్వారా మానవసమాజానికి భవిష్యత్ తరాలకు మేలు చేసినవారం అవుతామణి అన్నారు ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ వేల్పుల రమేష్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం ఈ పర్యావరణ సహిత మట్టిగణపతులను పంచుతున్నామని ఈ సంవత్సరం కూడా ప్రజలంతా మట్టి గణపతులను పూజించాలని కోరారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ వేల్పుల రమేష్ లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి రంగనాయక అధ్యక్షులు లయన్ కొమ్ము కరుణాకర్ లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి సెక్రటరీ బోడకుంట రాంకిషన్ ట్రెజరర్ మీసాల సత్యనారాయణ సీనియర్ సభ్యులు లయన్ సాదుల వెంకటేశ్వర్లు కావేటి రాజగోపాల్ లయన్ రేకులపల్లి శశాంక లక్ష్మణ్ లయన్ మధుకర్ రెడ్డి మూర్తి తిరుపతి రెడ్డి కుమారస్వామి వెంకటస్వామి లయన్ రాంచందర్ లయన్ నాగరాజు లయన్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## ఆపదలో అండగా హెల్పింగ్ హాండ్స్ సేవ కొమరం భీం యువసేన

### జర్నలిస్టు జనగామ నిరంజన్ కుటుంబానికీ 50 కిలోల బియ్యం అందజేత




**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 07 అక్షరం న్యూస్**

ఏ కష్టం వచ్చిన మేమున్నామంటూ అదుకుంటున్నారు ఆపదలో ఎంతో మందికి అండగా నిలుస్తున్నారు హెల్పింగ్ హాండ్స్ సేవ కొమరం భీం యువసేన పెద్దపల్లిలోని 26 వార్డు కమాన్ వాడలో గల జనగామ ఉమా భర్త జనగామ నిరంజన్ రిపోర్టర్ అనారోగ్య వలన రెండు సంవత్సరాల క్రితం మరణించగా వీరి కుటుంబ ఆర్థిక పరిస్థితుల తెలుసుకొని బాలేనందున అదే వార్డులో ఉన్న హెల్పింగ్ హాండ్స్ సేవా యూత్ పెద్దపల్లి అధ్యక్షులు కుక్క శ్రావణ్ కుమార్ మరియు కొమరం భీమ్ యువసేన అధ్యక్షులు కుక్క విక్రం వార్డులోని యూత్ సభ్యులందరూ కలిసి అండగా మేముంటామని ముందుకు వచ్చి 50 కిలోల రైస్ బ్యాగులు ఇవ్వడం జరిగింది ఇదే కాకుండా తమ కుటుంబానికి ఏ ఆపద వచ్చినా తమ వంతు బాధ్యతగా సహాయం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పెర్క ప్రేమ్ కుక్క అభినవ్ పెర్క శివ విజ్ఞాన్ జనగామ శ్రీధర్ ప్రణయ్ భాస్కర్ విజయ్ శ్రావణ్ శ్రీకాంత్ సుమన్ సిద్దు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఓ.బి.సి మోర్ఛ సహ ప్రముఖ్ నియామకం చిట్టవేనీ సదయ్య ఎన్నిక.



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా). సెప్టెంబరు 08, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మున్సిపాలిటీ సుగ్లంపల్లి నివాసి బిజెపి సీనియర్ నాయకులు చిట్టవేణి సదయ్య ను జిల్లా ఓ.బీ.సీ.మోర్చా సహప్రముఖ్ గా నియమిస్తూ బిజెపి రాష్ట్ర ఓ.బి.సి మోర్చా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భముగా బిజెపి జిల్లా నాయకులు చిట్టవేణి సదయ్య మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని జిల్లాలో బి.జె.పి. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి, దుగ్యాల ప్రదీప్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డికు, ఓ.బి.సి. మోర్ఛ రాష్ట్ర ఇంచార్జ్ బొజ్జ సంపత్, సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు కు ధన్యవాదాలు తెలుపుతూ ప్రతి మండలంలో ఓ.బీ.సీ.మోర్చా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు.

## అపూర్వ సమ్మేళనం



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు 8:**

మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999–2024 మధ్య పదవ తరగతి చదువుకున్న అయిదు బ్యాచ్లకు చెందిన విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం జరుపుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన మిత్రులంతా ఒక్క చోటకు చేరి... చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందోత్సహాలతో సందడి చేశారు. పరస్పరం ఒకరినొకరు ఆత్మీయతతో పలకరించుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంధన్, మోజెస్, విద్యానంద్, జ్ఞానేశ్వర్, శ్రీధర్, ఉపేందర్, చంద్రమోహన్ రెడ్డి, పవన కుమార్, ప్రవీణ్, జయమ్మ, శారద, ప్రస్తుత ప్రధానో పాధ్యాయుడు భారత రవిందర్, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు పుప్పాల వేణుకుమార్, ఉడుత శ్రీనివాస్, చిర్ర మహేందర్,కు డికాల రాజశేఖర్, లవకుమార్, సంజీవ, శంకర్, ప్రవళిక, సమత, పావని, మయూరి, ఉమ, స్వప్న, రేణుక, రజని, వేణు, కనకరాజు, భాస్కర్, శేఖర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయనగర్‌లో స్కై టీం ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని ఉత్సవాలు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 08 / అక్షరం న్యూస్ :**

మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధి లోని మార్కండేయ నగర్ స్కై టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, మల్లేష్, యుగేందర్, ప్రభాకర్, మహేష్, సంతోష్, నవీన్, మధు గౌడ్, అంబు, తరుణ్, వరుణ్, ధనుంజయ్, సాయి, జెశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## సాంబయ్యపల్లెలో సీఎమ్ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

**చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 08 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి మండలం సాంబయ్య పల్లె గ్రామంలో శనివారం రోజున ఉదయం సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నవీన్, కాట్న పెల్లి మాజీ ఎంపిటిసి కట్టెకోల తార –లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 08 / అక్షరం న్యూస్**
: యువత రక్తదాన శిబిరాలలో రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోకాపేట్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఆదివారం కోకాపేట్ లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 82 మంది యువకులు హాజరై రక్తదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. సాటి మనిషి ప్రాణం కాపాడేందుకు రక్తదానం ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాలలో పాల్గొని రక్తదానం చేయాలని అన్నారు. రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించిన పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ నిర్వాహకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ 8 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:**
రాబోయే రెండు రోజుల్లో జిల్లాకు భారీ వర్షసూచన నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనను విడుదల చేశారు.ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని సూచించారు.వరద నీటితో ప్రమాదకరంగా మారిన రోడ్లను దాటడానికి ప్రయత్నం చేయొద్దని సూచించారు.ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,వంకలు,నదులు,చెరువుల వద్దకు చూడటానికి వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని తెలిపారు.వర్షాలు తగ్గే వరకు వ్యవసాయ పనులకు మరియు పశువులు కాయడానికి వెళ్లకుండా ఉండాలని సూచించారు.ఇతర శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసు శాఖ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా వాగులు మరియు నదులలో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని,అవసరమైతే ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.ఎవరికైనా విపత్కర పరిస్థితి ఎదురైతే వెంటనే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను పొందాలని తెలియజేసారు.

## ఇంటర్నేషనల్ పోటీలలో బంగారు పతకం సాధించిన వంశీని అభినందించిన ఎమ్మెల్యే







**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 7/ అక్షరం న్యూస్ :**
సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశి అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 3 వరకు జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో 9 దేశాలతో తలపడి, ఇండియాకు బంగారు పతకం సాధించడం జరిగింది. వచ్చే నెల 4 వ తేదీ నుండి 13వ తేదీ వరకు, సౌత్ ఆఫ్రికా లోని సన్ సిటీ లో జరిగే కామన్వెల్త్ గేమ్స్ లో పవర్ లిఫ్టింగ్ పోటీలకు తెలంగాణ నుండి భారతదేశం తరుపున ఎంపిక అవ్వడం కూడా జరిగింది. ఈ ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకం సాధించిన వంశీని, మరియు కోచ్ జివి రామిరెడ్డిని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను, ఎమ్మెల్యే అభినందించడం జరిగింది.కాగా వచ్చే నెలలో సౌత్ ఆఫ్రికా లో జరిగే పవర్ లిఫ్టింగ్ పోటీలకు 1,60,000 రూపాయలు రాను పోను ఖర్చులకు చెల్లించవలసి ఉండగా,రాష్ట్ర శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి తో భద్రాచలం ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడడం జరిగింది. శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి స్పందించి జిల్లా అసోసియేషన్ వారు మరియు స్టేట్ అసోసియేషన్ వారు వంశీని తీసుకుని సోమవారం హైదరాబాద్ రమ్మని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ( నేషనల్ పవర్ లిఫ్టర్ ) భీమవరపు వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

### భారత యువ శాస్త్రవేత్త డాక్టర్ అశ్విని

## కుటుంబానికి బీపీ నాయక్ భరోసా...

### పదివేల రూపాయల ఆర్థిక సహాయం ...

### అశ్విని లాంటి యువ శాస్త్రవేత్తలను కోల్పోవడం అత్యంత బాధాకరం..



**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్)**
బోనకల్/సింగరేణి: ఇటీవల వరద ముంపులో ప్రాణాలు వదిలిన భారత యువ శాస్త్రవేత్త డాక్టర్ అశ్విని, వారి తండ్రి మోతిలాల్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్. ఇక్రిసాట్ లో వ్యవసాయ శాస్త్రవేత్తగా విధులు నిర్వహిస్తున్న గిరిజన బిడ్డ డాక్టర్ అశ్విని, చతిస్గడ్ రాయపూర్ వ్యవసాయ శాస్త్రవేత్తల సదస్సుకు పాల్గొనడానికి వెళ్తున్న తరుణంలో వరద ముంపులో కొట్టుకుపోయి ప్రాణాలు విడిచిన సంగతి అందరికీ తెలిసినదే. శనివారం అశ్విని కుటుంబ సభ్యులను బీపీ నాయక్ పరామర్శించారు, ముందుగా వారి చిత్రపటాలను పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఆ తర్వాత కుటుంబానికి పదివేల రూపాయలు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ అశ్విని లాంటి అత్యంత ప్రతిభ, నైపుణ్యం గల శాస్త్రవేత్త, నిపుణులను కోల్పోవడం అత్యంత బాధాకరమని, వారి కుటుంబానికి మద్దతుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,నర్సింగ్ శ్రీనివాస్, అడపా పుల్లారావు, సంతోష్, తొగర శ్రీను, తురక అనిల్, ప్రేమ్, రమేష్ నాయక్, సూర్య, గోపి, ధనుష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారూ

# విద్యుత్ ఫిర్యాదులను పరిష్కరించడానికి గ్రీవీయన్స్ పోర్టల్

### విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు -ఎన్పీడీసీఎల్ ఎస్సీ బొంకూరి సుదర్శన్

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 08 అక్షరం న్యూస్**
నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన నాణ్యమైన సేవలు అందించడానికి సంస్థ కట్టుబడి ఉన్నదని సేవలు అందించే క్రమంలో సంస్థ సిబ్బంది వినియోగదారులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తిస్తే ఉపేక్షించబోమని యాజమాన్యం తేల్చిచెప్పింది సంస్థలో అవినీతి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించామని ఎన్పీడీసీఎల్ సంస్థకు సంబంధించిన సిబ్బంది అధికారులు అవినీతికి పాల్పడుతూ సేవలకు ప్రతిఫలంగా లంచం అడిగితే విజిలెన్స్ వింగ్ ఆధ్వర్యంలో పర్యవేక్షించబడుతున్న ఈనంబరుకు 9281033233 అలాగే అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు కాల్ చేసి కూడా ఫిర్యాదు చేయగలరని తెలిపారు సంస్థ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు ఉత్తమమైన సేవలలో భాగంగా కాల పరిమితికి సిటిజన్ చార్టర్ లో బడి సేవలు అందించాలని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించడానికి ఎన్పీడీసీఎల్ గ్రీవీయన్స్ పోర్టల్ పెట్టడం జరిగిందని ఇందులో సమస్యలను పరిష్కరించుకోవచ్చని వివరించారు లంచం ఇవ్వకండి మాకు సమాచారం ఇవ్వండి అని 16 సర్కిళ్ల పరిధిలో అన్ని కార్యాలయాల్లో సబ్ స్టేషన్ లలో పోస్టర్లను ఇదివరకే పెట్టడం జరిగిందని చెప్పారు ఎవరైనా లంచం అడిగిన అందులో పొందు పరచబడిన నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు అవినీతి రహిత సమాజములో భాగంగా విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం ఈ పోస్టర్లను అతికించడం జరిగిందని



అన్నారు సంస్థ పరిధిలో అవినీతి రహిత వాతావరణం కల్పించడానికి వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడానికి యాజమాన్యం నిబద్ధతతో పనిచేస్తున్నదని వినియోగదారులకు సేవల విషయంలో ఇబ్బంది కలిగేలా ప్రవర్తించడం మరియు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని ఎస్సీ బొంకూరి సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మున్నేరు వరద ముంపు ప్రాంతాలలో అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో నష్టం వివరాలను సమగ్రంగా సేకరించాలి..

**– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్)**
మున్నేరు వరద ముంపు ప్రాంతాలలో అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో నష్టం వివరాలను సమగ్రంగా సేకరిస్తున్నారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ఆదివారం కాల్వొడ్డు, జూబ్లీక్లబ్, రజబ్అలీ పార్క్ ఏరియా, జూబ్లీపురా, మున్నేరు వరద ముంపు ప్రాంతాలలో కలెక్టర్ పర్యటించి, బాధితులతో మాట్లాడారు. ఇటీవల వచ్చిన వరద ఎన్నడూలేని విధంగా జూబ్లీ క్లబ్ వరకు రావడానికి గల ప్రధాన సమస్యలను పరిష్కరించడం కోసం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానికులు, చిరు వ్యాపారులతో మాట్లాడి వరద ముంపు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో లేని విధంగా వర్షం బీభత్సం సృష్టించిందని, పలు కుటుంబాలకు ఆస్తి నష్టం అపారంగా జరిగిందని బాధితులను ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని జరిగిన నష్టం వివరాల సేకరణ ప్రక్రియ చురుగ్గా కొనసాగుతుందని చెప్పారు. మున్నేరు వరద బాధితుల సమగ్ర సమాచారం వేగవంతంగా ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఇబ్బందులు, రోడ్డులు, సైడ్ కాలువలు, విద్యుత్ లైన్ లు, వివిధ మౌలిక సదుపాయాలను ప్రాథమిక అంచనాలతో తక్షణ మరమ్మత్తులు పూర్తి చేస్తామన్నారు. పర్యావరణంలో వస్తున్న మార్పుల కారణంగా ప్రకృతి విపత్తులు అసాధారణ స్థాయిలో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయని అన్నారు. వాతావరణ శాఖ చెప్పిన సూచనల ప్రకారం మున్నేరు ఎగువన ఉన్న వర్షభావం వల్ల ముందస్తు ముప్పులను గమనించి మున్నేరు పరివాహక లోతట్టు ప్రాంతాలలో ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు రావాలని కోరుతూ ఇంటింటి తిరిగి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. దయచేసి అధికారులకు, సిబ్బందికి మున్నేరు ముంపు ప్రదేశాల స్థానికులు సహకరించాలని కలెక్టర్ అన్నారు. రానున్న నాలుగైదు రోజులు వర్షాల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, జర్వం, సీజనల్ వ్యాధులను నిర్లక్ష్యం చేయవద్దని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ ఉన్నారు.

# కొలువు దీరిన గణనాథులు ...

### అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు..



**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్)**
వైరా మండలంలో వినాయక చవితి పర్వదినాన్ని శనివారం సాంప్రదాయ రీతిలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు విద్యుత్ దీపాలతో మండపాలను అలంకరించారు అడుగు ఎత్తులో ఉన్న మట్టి విగ్రహాలు మొదలుకొని 15 అడుగుల ఎత్తులో ఉండే నాలుగు ఐదు సైజుల్లో ఉన్న విగ్రహాలను వైరా ఖమ్మం తదితర ప్రాంతాల్లో ముందుగానే ఆర్డర్ చేసుకొని వాడవాడలా గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు నిర్వహించారు వినాయక చవితి పర్వదిన సందర్భంగా శనివారం వైరా మండలంలోని 22 గ్రామపంచాయతీ పరిధిలో దాదాపు 300కు పైగా గణనాథులు కొలువు తీరారు అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు విగ్రహాలు ఏర్పాటు చేశారు విగ్రహాల వద్ద ఉదయం సాయంత్రం పూజారులచే పూజలు చేయించి వినాయకునికి నైవేద్యం పెట్టి భక్తులకు అందించారు వైరా మున్సిపాలిటీ పరిధిలో నవరాత్రి ఉత్సవాలకు గణనాథులు కొలువు తీరారు మండల వ్యాప్తంగా వాడవాడల ఆకర్షణంగా ఏర్పాటు చేసిన మండపాలలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజులు పాటు రోజుకు రీతిలో గణనాథులు పూజలు అందుకోనున్నారు ప్రత్యేక సెట్టింగులు విద్యుత్ దీపాలు పచ్చదనం కనువిందు చేసేలా చవితి మండపాలు ముస్తాబు చేశారు. వైరా పట్టణంలో శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు గత ఆరు సంవత్సరాలుగా శ్రీ వరిసిద్ది వినాయక మందిరంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు వైరా లోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో భారతమాత గజాలను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో 9 అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని ఉంచి పూజలు నిర్వహిస్తున్నారు వైరా లోని సాయి నగర్ లో ఉన్న సాయిబాబా మందిరంలో శ్రీ వేద పాఠశాలలో శాంతినగర్ మండల పరిషత్ కార్యాలయం పరిధిలో 12వ వార్డులో రేచర్ల బజార్లో వాటర్ ప్లాంట్ పరిధిలో వైరా లోని ద్వారకా నగర్ ఎస్సీ కాలనీ లంబాడి తండా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం లో బొజ్జ గణపయ్యల విగ్రహాలు ఏర్పాటు చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు పిల్లలనుండి పెద్దల వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకున్నారు విఘ్నేశ్వరుని పూజిస్తే ఉన్నతివిద్య లభిస్తుందని సద్గుణ సంబంధమైన సంతానం కలుగుతుందని పునరావృత్తమైన మోక్షం కలుగుతుందని జీవితం ఆనందంగా సాగుతుందని ప్రజలు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు సర్వ గుణాల అధిపతి అయిన వినాయకుడిని పూజిస్తే ఎలాంటి విఘ్నాలు లేకుండా తలపెట్టిన పనులు విజయవంతవుతాయని భక్తులు నమ్ముతారు వైరా గాంధీ చౌక్ లో శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులచే కుంకుమ పూజలు శ్రీ సాయి వాసవి భజన బృందం వారిచే భజన కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు.



# లంచం ఇవ్వకండి మాకు సమాచారం ఇవ్వండి

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అక్షరం న్యూస్/ 8 సెప్టెంబర్:**
నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన నాణ్యమైన సేవలు అందించడానికి సంస్థ కట్టుబడి ఉన్నదని , సేవలు అందించే క్రమంలో సంస్థ సిబ్బంది వినియోగదారులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తిస్తే ఉపేక్షించబోమని యాజమాన్యం తేల్చిచెప్పింది .

సంస్థలో అవినీతి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించామని, టీ జి ఎన్ పి డి సి ఎల్ సంస్థకు సంబంధించిన సిబ్బంది, అధికారులు అవినీతికి పాల్పడుతూ సేవలకు ప్రతిఫలంగా లంచం అడిగితే, విజిలెన్స్ వింగ్ ఆధ్వర్యంలో పర్యవేక్షించబడుతున్న ఈ నంబరుకు 9281033233, అలాగే అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు కాల్ చేసి కూడా ఫిర్యాదు చేయగలరని తెలిపారు. సంస్థ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు ఉత్తమమైన సేవలలో భాగంగా కాల పరిమితికి(సిటిజన్ చార్టర్) లోబడి సేవలు అందించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించడానికి ఎన్పీడీసీఎల్ గ్రీవియన్స్ పోర్టల్ పెట్టడం జరిగిందని ఇందులో సమస్యలను పరిష్కరించుకోవచ్చని వివరించారు . లంచం ఇవ్వకండి మాకు సమాచారం ఇవ్వండి అని 16 సర్కిళ్ల పరిధిలో అన్ని కార్యాలయాల్లో, సబ్ స్టేషన్ లలో పోస్టర్లను ఇదివరకే పెట్టడం జరిగిందని చెప్పారు. ఎవరైనా లంచం అడిగిన అందులో పొందు పరచబడిన నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు . అవినీతి రహిత సమాజము లో భాగంగా విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం ఈ పోస్టర్లను అతికించడం జరిగిందని అన్నారు . సంస్థ పరిధిలో అవినీతి రహిత వాతావరణం కల్పించడానికి, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడానికి యాజమాన్యం నిబద్ధతతో పనిచేస్తున్న దని , వినియోగదారులకు సేవల విషయంలో ఇబ్బంది కలిగేలా ప్రవర్తించడం మరియు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని యాజమాన్యం తెలిపింది .

# బ్రాహ్మణ కుంట చెరువు పై హైదరాబాద్ ప్రజాభవన్ లో పిర్యాదు

**-బ్రాహ్మణ కుంట చెరువు శిఖం భూమిని కబ్జా నుండి కాపాడండి.**
**-తప్పుడు రిపోర్టులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోండి.**
**-ఏఐఎఫ్. బీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్**



**చొప్పదండి/ కరీంనగర్ సెప్టెంబర్ 08 (అక్షరం న్యూస్ )**
అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణం లోని బ్రాహ్మణ కుంట చెరువు శిఖం భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని, తప్పుడు రిపోర్టులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో ముఖ్యమంత్రి కి కరీంనగర్ జిల్లా ఏఐఎఫ్. బీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఫిర్యాదు చేసినారు. అనంతరం బండారి శేఖర్ మాట్లాడుతూ చొప్పదండి పట్టణం లోని బ్రాహ్మణ కుంట చెరువు శిఖం భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి, మున్సిపల్, రెవిన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినా కూడా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అందుకే హైదరాబాదులోని ప్రజాభవన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. బ్రాహ్మని కుంట చెరువు పై తప్పుడు రిపోర్టులు ఇచ్చిన తహసీల్దార్ నరేందర్, ఆర్ ఐ జీవన్ రెడ్డి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెరువు శిఖం భూమి సర్వే నెంబర్ 300 లో పూర్తి విస్తీర్ణం తీసి హద్దులు నిర్ణయించాలని, శిఖం భూమి పక్కనే ఉన్న పట్టభూమి సర్వే నెంబర్ :301 లో పూర్తి విస్తీర్ణం తీయాలని వారు అమ్ముకోగా ఎంత భూమి మిగిలి ఉన్నదో బయట పెట్టాలని డిమాండ్ చేసారు. ప్రస్తుత చొప్పదండి తహసీల్దార్ రీసర్వే నిర్వహించి చెరువు శిఖం భూమిని కబ్జాదరులా నుండి కాపాడాలని డిమాండ్ చేశారు. భూముల ధరలు పెరగడంతో భూ మాఫియా కబ్జాదారులు చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేస్తున్నారని విమర్శించారు. చెరువులో ఉన్న అక్రమ నిర్మాణాల ఉంటే కూల్చివేతలో రాజి పడకుండా కూల్చివేయాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణ కుంట కుంట శిఖం చెరువుకు హద్దులు నిర్ణయించినాకే మున్సిపాలిటీ నుండి నిర్మాణం అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చెరువులు కబ్జాదారులకు కాపలాదారులుగా రెవిన్యూ, ఇగిగేషన్ , మున్సిపాలిటీ అధికారులు ఉంటున్నారని ఆరోపించారు. బ్రాహ్మణ కుంట చెరువుకు హద్దులు నిర్ణయించకుండా, ఇరిగేషన్ నుండి ఎన్ఓసీలు లేకుండా మున్సిపల్ కమిషనర్ నిర్మాణ అనుమతులు ఇస్తే కమిషనర్ పై ఆందోళన పోరాటలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి. ప్రశాంత్ కుమార్, ఇతరులు పాల్గొన్నారు.

## 87 లక్షల గంజాయి పట్టివేత అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న వారిపై

# ఉక్కు పాదం మోపుతాము డి.ఎస్.పి షేక్ అబ్దుల్ రెహమాన్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ జూలూరుపాడు/ 8 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:**
జూలూరుపాడు లో పోలీసులు వాహన తనిఖీ చేపట్టగా ఎస్సై రాణా ప్రతాప్ కి నమ్మదగిన సమాచారం మేరకు కొత్తగూడెం వైపు నుండి ఖమ్మం వైపు వెళ్తున్న ఇన్నోవా కారులో సుమారు 87 లక్షల విలువ చేసే 246 కేజీ ల గంజాయిని జూలూరుపాడు పోలీసులు స్వాదినం చేసుకున్నట్లు తెలిపిన కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఒక ద్విచక్రవాహనం, నాలుగు సెల్ ఫోన్ లు, ఇన్నోవా కార్ ను స్వాదినం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు . బైకుపై వచ్చిన వ్యక్తిని పోలీసులు విచారించగా తన పేరు దుగ్గింపుడి శివశంకర్ రెడ్డి . కారు డ్రైవర్ గా వస్తున్న వ్యక్తి పేరు నాగేంద్రబాబు అని చెప్పాడు దుగ్గినపూడి శివశంకర్ రెడ్డి పై గతంలో 6 కేసులు ఉన్నాయని ఇప్పుడిది ఏడవ కేసని డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ వివరించారు . డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు, జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్, సిబ్బంది మరియు సిసిఎస్ ప్రవీణ్, లను అభినందించారు. మీడియా సమావేశంలో డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, సిసిఎస్ ప్రవీణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఎస్సై అశోక్ రెడ్డి

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 08/అక్షరం న్యూస్ )**
పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులు ట్రాఫిక్ నియమాలు రోడ్డు భద్రత పాటించకపోతే కఠినమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ తెలియజేశారు ఈ సందర్భంగా పలువురికి రోడ్డు భద్రతపై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై జి. అశోక్ రెడ్డి మాట్లాడుతూ,,ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై, ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాలపై కేసులు నమోదు చేశారు. రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాల కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రదేశాలలో ,స్కూల్స్ కాలేజీ లలో ఆత్మహత్యలు డ్రగ్స్ బాల్య వివాహాలు వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. ఆన్లైన్,క్యూఆర్ కోడ్ , వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు,పై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళలు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి. అశోక్ రెడ్డి తో పాటు ఏఎస్ఐ ఎస్. సుధాకర్. కానిస్టేబుల్సఎస్ లావణ్య.ఎం రజిత.వై రాజేందర్.కె. రాజు తదితరులు పాల్గొన్నారు.



# వైరా మున్సిపాలిటీలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ -విత్తృత పర్యటన...





**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్)**
వైరా మున్సిపాలిటీ 13వ వార్డులో ఎంపిడిఓ కార్యాలయం రోడ్డు నందు షేక్ అబ్దుల్ నివాసం రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇల్లు పూర్తిగా తడిచి నాని ఇంటి పై కప్పు కులీ అబ్దుల్ కుమార్తె మీదా పడి తలకు గాయలైనాయి వారి నివాసాన్ని సందర్శించి పరామర్శించినారు అనంతరం వార్డులో పూర్తిగా తడిచి ప్రమాదంగా మారిన నివాసాలని పరిశీలించి అధికారులను రిపోర్ట్ రాసుకోమని అదేశించారు.అదేవిధంగా ఆ వార్డులో నీళ్ళు నిల్వ వుండకుండా డ్రైనేజీలు సరిచెయ్యమని అదేశించారు.అనంతరం 2 వ వార్డు నందు గత కొన్ని సంవత్సరాలుగా స్మశానవాటికకు దారి లేక ఆ వార్డు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఆ యెక్క వార్డు నందు పర్యటించి అక్కడి స్మశాన వాటికను పరిశీలించారు అనంతరం అధికారులను చర్చించి రోడ్డు ఇప్పించ మార్గం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, పొదిల హరినాథ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, పల్లపు కొండలు, బండారు నాగరాజు, ఎండీ అన్వర్, షేక్ ఖ్జల్, షేక్ ఆన్సర్, వేముల కుమార్, రాచకొండ సాయి, తేజవత్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు మా కనకన్న.... . ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

## పుట్టినరోజు వేడుకలో ..డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్





ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్)
ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బర్త్ డే వేడుకలు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా కార్యాలయంలో.. ఇల్లందులో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో ప్రతి వ్యక్తికి సుపరిచితుడని, చిన్నప్పటినుండే రాజకీయాలను పుణికి పుచ్చుకున్న వ్యక్తిగా, 2009లో తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ నిరాకరించినప్పటికీ స్వతంత్ర అభ్యర్థిగా కొద్ది తేడాతో ఓడిపోయాడని, తిరిగి 2014లో టికెట్ తెచ్చుకుని అఖండ మెజారిటీతో గెలవడం జరిగిందని, అదేవిధంగా 2023లో జరిగిన ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలోనే రికార్డు మెజార్టీ సాధించడం జరిగిందని తెలిపారు. మంచి మనసు గల వ్యక్తి అని, ముఖ్యంగా ఆయన బాటలో నేను నడవడం నా అదృష్టంగా భావిస్తున్నానని, ఒక అన్నలాగా నాకు మార్గదర్శి గా ఉన్నారని, అలాంటి వ్యక్తి ఇంకా ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ఇంకా మంచి పనులు చేసి ఇల్లందు ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోవాలని ఆశిస్తున్నా నని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్, డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, బానోతు నరసింహ నాయక్, పుట్ట ఉపేందర్ నాగేంద్రబాబు నాగరాజు, శీలం పుల్లయ్య, గుగులోత్ రవి మల్లికార్జున్ , సత్తి వెంకన్న మెండం శ్రీను, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహ ప్రతిష్టాపన



**చొప్పదండి/ కరీంనగర్,సెప్టెంబర్ 08 (అక్షరం న్యూస్ )**
చొప్పదండి మండలం లోని రేవల్లే గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమం లో హనుమాన్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇండీజీన్ ఐపీఓ ప్రారంభం.. రూ.1,842 కోట్ల సమీకరణ లక్ష్యం




ముంబయి: ఆరోగ్యసంరక్షణ రంగంలోని సంస్థలకు సాంకేతిక సేవలు అందించే ఇండీజీన్ లిమిటెడ్ ఐపీఓ సోమవారం ప్రారంభమైంది. రూ.1,842 కోట్లు సమీకరించేందుకు సిద్ధమైంది.మే 8న పబ్లిక్ ఇష్యూ ముగియనుంది. ధరల శ్రేణి రూ.430–452గా నిర్ణయించింది. మదుపర్లు రూ.14,916తో కనీసం 33 షేర్లకు (ఒక లాట్) బిడ్లు దాఖలు చేయాలి.ఈ ఐపీఓలో రూ.760 కోట్ల విలువ చేసే కొత్త షేర్లను జారీ చేస్తున్నారు. మరో రూ.1,082 కోట్ల షేర్లను 'ఆఫర్ ఫర్ సేల్' కింద విక్రయిస్తున్నారు. పబ్లిక్ ఇష్యూలో 50 శాతం షేర్లను అర్హతగల సంస్థాగత మదుపర్లు (%ు×దీం%), 15 శాతం సంస్థాగతేతర మదుపర్లు , 35 శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు రిజర్వ్ చేశారు. ఈ కంపెనీ ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.549 కోట్లు సమీకరించింది. రూ.452 ధర వద్ద 1.21 కోట్ల షేర్లను విక్రయించింది. ఈ ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, మూలధన అవసరాలు, గత కొనుగోళ్ల బకాయిలు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు కంపెనీ తెలిపింది.ఇండీజీన్‌ను 1998లో స్థాపించారు. ఈ కంపెనీ బయోఫార్మా, బయోటెక్, వైద్య పరికరాల తయారీ రంగంలోని సంస్థలకు టెక్ ఆధారిత సేవలు అందిస్తుంది. ఉత్పత్తుల అభివృద్ధి, వాటిని మార్కెట్‌లోకి విడుదల చేయడం, క్లినికల్ ట్రయల్స్, నియంత్రణాపరమైన అంశాలు, ఫిర్యాదులు, అమ్మకాల వంటి విభాగాల్లో కంపెనీలకు తోడ్పాటునందిస్తుంది. 2023 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆస్తుల విలువ రూ.2,203 కోట్లుగా ఉంది. ఆదాయం రూ.2,364 కోట్లు, పన్నేతర లాభం రూ.266 కోట్లుగా నమోదైంది.ఐపీఓ వివరాలు సంక్షిప్తంగా..ఐపీఓ తేదీలు: మే 6–8,ధరల శ్రేణి: రూ.430–452,షేరు ముఖ విలువ: రూ.2,కనీసం కొనాల్సిన షేర్ల సంఖ్య: 33 (ఒక లాట్),కనీస పెట్టుబడి: రూ.14,916,అలాట్‌మెంట్ తేదీ: మే 9,రిఫండ్ తేదీ: మే 10డీమ్యాట్ ఖాతాలకు షేర్ల బదిలీ: మే 10,లిస్టింగ్ తేదీ: మే 13.

(గమనిక: ఐపీఓలో పెట్టుబడి నష్టభయంతో కూడుకున్న వ్యవహారం. పై వివరాలు కేవలం సమాచారం కోసం మాత్రమే. ఐపీఓలో మదుపు చేయడం పూర్తిగా మీ వ్యక్తిగత

# 3 ఐపీఓలు.. రూ.6,400 కోట్ల లక్ష్యం




దిల్లీ: ఈ వారం మూడు కంపెనీల తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)లు మార్కెట్‌లో సందడి చేయనున్నాయి. రూ.6,400 కోట్ల సమీకరించే లక్ష్యంతో ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్, ఇండీజీన్, టీబీఓ టెక్ ఐపీఓలు వస్తున్నాయి.ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్: బ్లాక్‌స్టోన్ పెట్టుబడులు కలిగిన ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ ఈ నెల 8న ప్రారంభమై 10న ముగియనుంది. ఒక్కో షేరుకు ధరల శ్రేణిగా రూ.300– 315 నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.3000 కోట్లు సమీకరించనుంది. రిటైల్ మదుపర్లు 47 షేర్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.ఇండీజీన్: ఆరోగ్య సంరక్షణ టెక్ సంస్థ ఇండీజీన్ ఐపీఓ ఈ నెల 6న (నేడు) ప్రారంభమై 8న ముగియనుంది. ఇందుకు ధరల శ్రేణిగా రూ.430– 452 నిర్ణయించారు.

గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.1,842 కోట్లు సమీకరించనుంది. రిటైల్ మదుపర్లు కనీసం 33 షేర్లకు దరఖాస్తు చేసుకోవాలి.టీబీఓ టెక్: ట్రావెల్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ టీబీఓ టెక్ ఐపీఓ మే 8న ప్రారంభమై 10న ముగియనుంది. ధరల శ్రేణిగా రూ.875– 920 నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.1,551 కోట్లు సమీకరించాలని భావిస్తోంది. రిటైల్ మదుపర్లు కనీసం 16 షేర్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.2004 నుంచి చూస్తే.. గత నాలుగు సార్వత్రిక ఎన్నికలు జరిగిన మే నెలల్లో ఒక్క ఐపీఓ కూడా మార్కెట్ ముందుకు రాలేదు. ఈ సారి అందుకు భిన్నంగా ఐపీఓలు వస్తున్నాయి. ఐపీఓ ద్వారా రూ.1300 కోట్లు సమీకరించేందుకు ముత్తూట్ ఫైనాన్స్ అనుబంధ సంస్థ బెల్‌స్టార్ మైక్రోఫైనాన్స్ ఆదివారం సెబీ వద్ద ముసాయిదా పత్రాలు దాఖలు చేసింది.

# లాభాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు.. 74,000 ఎగువన సెన్సెక్స్




ముంబయి: దేశీయ స్టాక్ సూచీలు సోమవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మన సూచీలకు అండగా నిలుస్తున్నాయి.ఉదయం 9:25 గంటల సమయంలో సెన్సెక్స్ 202 పాయింట్ల లాభంతో 74,080 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 35 పాయింట్లు పుంజుకొని 22,511 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.42 వద్ద ప్రారంభమైంది.సెన్సెక్స్‌–30 సూచీలో కోటక్ మహీంద్రా బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టీసీఎస్, అల్ట్రాటెక్ సిమెంట్, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎం అండ్ ఎం, సన్‌ఫార్మా, ఎన్‌టీపీసీ షేర్లు లాభాల్లో ఉన్నాయి. టైటన్, ఎస్‌బీఐ, పవర్‌గ్రిడ్, ఎల్ అండ్ టీ, ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి.అమెరికా మార్కెట్లు గతవారం లాభాలతో ముగిశాయి. నేడు ఆసియా ప్రధాన సూచీలు సానుకూలంగా ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 83.14 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. 'విదేశీ సంస్థాగత మదుపర్లు' శుక్రవారం నికరంగా రూ.2,391.98 కోట్ల విలువ చేసే వాటాలను

# కండలు పెంచడానికి మీకెంత ప్రోటీన్ కావాలో తెలుసా?



కండరాలను నిర్మించడానికి శక్తి శిక్షణ ముఖ్యమైనది. సరైన మొత్తంలో ప్రోటీన్ తీసుకోవడం. కండరాల పెరుగుదలను ఆప్టిమైజ్ చేయడానికి ఎంత ప్రోటీన్ అవసరమో అన్నది వ్యక్తులను బట్టి మారుతుంది. శరీరంలోని ప్రతి కణం, కణజాలంలో ప్రోటీన్ కనిపిస్తుంది. ఇది శరీరంలో చాలా ముఖ్యమైన పాత్రలను కలిగి ఉన్నప్పటికీ, కండరాల పెరుగుదలకు ప్రోటీన్ కీలకం ఎందుకంటే ఇది కండరాల కణజాలాన్ని సరిచేయడానికి, నిర్వహించడానికి సహాయపడుతుంది. సాధారణ వ్యక్తికి కిలోకు 0.8 గ్రాముల ప్రోటీన్ అవసరం ఉంటుంది. అయితే కండలు కావాలనుకునే వారికి ఎక్కువ మొత్తంలో ప్రోటీన్ అవసరం అవుతుంది. శరీరానికి అవసరమైన దానికంటే తక్కువ ప్రోటీన్ తీసుకోవడం వల్ల కండరాల ద్రవ్యరాశి తగ్గుతుంది. కండలు కావాలంటే ప్రోటీన్ ఎక్కువ కావాల్సిందే.

**కండరాల నిర్మాణానికి ప్రోటీన్ ఎందుకు ముఖ్యమైనది?**

శరీరంలోని కణాలు, కణజాలాలకు బిల్డింగ్ బ్లాక్‌లుగా పనిచేసే అమైనో ఆమ్లాలతో ప్రోటీన్ తయారవుతుంది. 20 అమైనో ఆమ్లాలు కలిసి ప్రోటీన్లను ఏర్పరుస్తాయి. కొన్ని మానవ శరీరం ద్వారా సంశ్లేషణ చేయబడతాయి, మరికొన్ని చేయలేవు. శరీరం తయారు చేయలేని తొమ్మిది అమైనో ఆమ్లాలను ముఖ్యమైన అమైనో ఆమ్లాలు అంటారు. వీటిని ఆహారం ద్వారా పొందాలి.ఒక వ్యక్తి ప్రోటీన్ తిన్నప్పుడు, అది జీర్ణమై అమైనో ఆమ్లాలుగా విభజించబడుతుంది. ఇవి కణజాల పెరుగుదల, మరమ్మత్తు, రోగనిరోధక పనితీరు, శక్తి ఉత్పత్తితో సహా శరీరంలోని అనేక ప్రక్రియలలో పాల్గొంటాయి. ఇతర శరీర కణజాలాల లాగే, కండరాల ప్రోటీన్లు నిరంతరం విచ్ఛిన్నం అవుతూ, పునర్నిర్మించబడతాయి. కండరాలను నిర్మించడానికి, ఒక వ్యక్తి విచ్ఛిన్నమైన దానికంటే ఎక్కువ ప్రోటీన్ తీసుకోవాలి. ప్రోటీన్‌లో నత్రజని అధికంగా ఉన్నందున దీనిని తరచుగా నెట్ పాజిటివ్ నైట్రోజన్ బ్యాలెన్స్‌గా సూచిస్తారు.ఒక వ్యక్తి తగినంత మొత్తంలో ప్రోటీన్‌ను తీసుకోకపోతే, వారి శరీర పనితీరుకు మద్దతు ఇవ్వడానికి, మరింత ముఖ్యమైన కణజాలాలను సంరక్షించడానికి అవసరమైన అమైనో ఆమ్లాలతో శరీరాన్ని అందించడానికి కండరాలను విచ్ఛిన్నం చేస్తుంది. కాలక్రమేణా, ఇది కండర ద్రవ్యరాశి మరియు బలం తగ్గడానికి దారితీస్తుంది. చివరగా, శరీరం కండరాల ప్రోటీన్ సంశ్లేషణ కోసం అమైనో ఆమ్లాలను ఉపయోగిస్తుంది. ఇది కండరాల మరమ్మత్తు, పునరుద్ధరణ మరియు కఠినమైన వ్యాయామాల తర్వాత పెరుగుదల యొక్క ప్రాథమిక డ్రైవర్.ద**మీకు ఎంత ప్రోటీన్ అవసరం?**

19 ఏళ్లు పైబడిన చాలా మంది ఆరోగ్యవంతమైన పెద్దలు తమ రోజువారీ కేలరీలలో 10–35% మధ్య ప్రోటీన్ పొందాలి. ఒక గ్రాము ప్రోటీన్ 4 కేలరీలను అందిస్తుంది. దీని అర్థం రోజుకు 2,000 కేలరీలు తినే వ్యక్తి రోజుకు 50 మరియు 175 గ్రాముల ప్రోటీన్‌ను తినవలసి ఉంటుంది. నైట్రోజన్ బ్యాలెన్స్ నిర్వహించడానికి, కండరాల నష్టాన్ని నివారించడానికి అవసరమైన మొత్తం ఆధారంగా ప్రోటీన్ కోసం శరీర బరువుకు కిలోకు 0.8 గ్రా ప్రస్తుత . అయినప్పటికీ, కండరాలను నిర్మించాలని చూస్తున్న చురుకైన వ్యక్తులకు ఈ సిఫార్సులను విస్తరించడం సరైనది కాదు.కండర ద్రవ్యరాశిని నిర్మించే విషయానికి వస్తే, వయస్సు, లింగం, కార్యాచరణ స్థాయి, ఆరోగ్యం, ఇతర వేరియబుల్స్‌తో సహా అనేక కారకాలపై ఆధారపడి ఒక వ్యక్తి రోజువారీ ప్రోటీన్ యొక్క ఆదర్శ పరిమాణం మారుతూ ఉంటుంది. అయినప్పటికీ, శరీర బరువు ఆధారంగా కండరాల పెరుగుదలకు పెద్దలకు అవసరమైన ప్రోటీన్ మొత్తాన్ని ఎలా లెక్కించాలో అనేక అధ్యయనాలు మాకు మంచి ఆలోచనను అందించాయి.హెయిర్ స్ట్రెటనర్స్ ను ఎక్కువగా వాడుతున్నారా.. క్యాన్సర్ ముంపు పొంచి ఉన్నట్లే! హెయిర్ స్ట్రెటనర్స్ ను ఎక్కువగా వాడుతున్నారా.. క్యాన్సర్ ముంపు పొంచి ఉన్నట్లే!

కొంతమంది పోషకాహార నిపుణులు జంతు ప్రోటీన్ మూలాలను కండర ద్రవ్యరాశిని నిర్మించే విషయంలో మొక్కల ఆధారిత ప్రోటీన్ మూలాల కంటే ఉన్నతమైనదిగా భావిస్తారు. ఎందుకంటే అవి పూర్తి ప్రోటీన్లు మరియు శరీరానికి అవసరమైన అన్ని ముఖ్యమైన అమైనో ఆమ్లాలను తగినంత మొత్తంలో కలిగి ఉంటాయి. అవి కూడా సులభంగా జీర్ణమవుతాయి.కొంతమంది నిపుణులు చాలా మొక్కల ప్రోటీన్‌లను అసంపూర్ణ ప్రోటీన్‌లుగా పరిగణిస్తారు. ఎందుకంటే, వాటిలో అన్ని అవసరమైన అమైనో ఆమ్లాలు ఉండవు. అయినప్పటికీ, వ్యక్తులు పూర్తి ప్రోటీన్‌ను రూపొందించడానికి అసంపూర్ణమైన ప్రోటీన్ మూలాలను జత చేయవచ్చు.



# నగలు నప్పితేనే హుందా

ఎక్కడికైనా వెళ్లేటప్పుడు సందర్భానికి తగినట్లు దుస్తుల ఎంపిక ఉంటుంది. మేకప్ అంతా పూర్తయిన తర్వాత చివరిగా ధరించే నగల విషయంలోనూ ఇదే సూత్రాన్ని పాటించాలంటున్నారు నగల డిజైనర్లు.అవుట్‌ఫిట్‌కు తగిన నగ ముఖానికి మరింత అందాన్ని, హుందాతనాన్ని తెచ్చిపెడుతుందని చెబుతున్నారు.

**హూప్స్ ..**

కాలేజీ లేదా ఆఫీస్‌కు వెళ్లేటప్పుడు ధరించే క్యాజువల్ దుస్తులపై రెండుమూడు ముత్యాలుండేలా లేదా గోల్డ్ హూప్స్‌లాంటివి మ్యాచ్ అవుతాయి. గోల్డ్ డాంగ్లెర్స్ కూడా సాధారణ దుస్తులకు నప్పుతాయి. సింపుల్ లుక్ కావాలంటే సోలిటెయిర్స్‌ను ఎంపిక చేసుకోవాలి. స్టడ్స్‌లా ఉండే వీటిలో ఒక ముత్యం లేదా రాళ్లు పొదిగి ఉంటే చాలు. ముఖాన్ని సింపుల్‌గా కనిపించేలా చేస్తాయి. వీటికి చిన్న హ్యాంగింగ్ జత అయినా ముఖానికి నప్పుతుంది. అవుట్‌ఫిట్‌కు యునిక్ లుక్‌ను అందిస్తుంది. ఇందులో రంగురాళ్లుంటే ఫ్యాషన్ లుక్‌ను తెచ్చిపెడుతుంది. అలాగే జామెట్రీ బ్రాస్ ఇయర్ రింగ్స్ చుడీదార్ లేదా జీన్స్, షర్ట్ కాంబినేషన్‌కు సరైన ఎంపిక.

**స్టేట్‌మెంట్ జుయెలరీ..**

శుభకార్యాలు, పండుగల్లో ప్రత్యేకంగా కనిపించాలనుకునేవారికి ఈ స్టేట్‌మెంట్ జుయెలరీ అలంకరణ మరింత ఆకర్షణీయంగా మారుస్తుంది. దుస్తులకు సరిపోయేలా వీటిని ఎంచుకోవాలి. ఫ్లోరల్ ఇయర్‌రింగ్స్, గోల్డ్ చెయిన్ చోకర్స్ వంటివి సంప్రదాయ వస్త్రాలకు సరిగ్గా సరిపోతాయి. వీటిని పండుగలకు ధరిస్తే సందర్భానికి సరైన ఎంపిక. ముదురు వర్ణం పట్టు, ఫ్యాన్సీ చీరలపై హెవీ బీడెడ్ కుందన్ నెక్లెస్‌లు నప్పుతాయి. మ్యాచింగ్‌గా కశ్మీరీ జుమ్కీలు రెండు వరుసలుగా భుజాల వరకు జాలువారేలా ఉంటే చాలు. నిండుదనాన్నిస్తాయి. అలాగే నాలుగైదు వరుసల ముత్యాల గొలుసుకు రాళ్లుపొదిగిన పెండెంట్ జత సాయంకాలపు పార్టీలకు సింపుల్‌గా బోర్డరుతో ఉండే పట్టు, జరీ, కాటన్ చీరలపై అందంగా అమరిపోతుంది. షాండ్లియర్ ఇయర్‌రింగ్స్ మాత్రం కాస్తంత పెద్దగా ఎంపిక చేసుకున్నప్పుడు మెడలో తేలికైన నగ లేదా అసలు ఏమీ పెట్టుకోకపోయినా సింపుల్‌గా, హుందాగా కనిపిస్తుంది. అలాగే దుస్తులకు మ్యాచింగ్‌గా పూర్తిగా సిల్వర్ జుయెలరీ కూడా హుందాతనాన్ని అందిస్తుంది.

**సమన్వయంగా..**

దుస్తులను ఆభరణాలు సమన్వయం చేయాలి.

హెవీ జుయెలరీ ధరించినప్పుడు దుస్తులు కూడా హెవీగా కనిపి ంచేలా ఎంపిక చేసుకోవాలి. అలాగే డైమండ్ జుయెలరీతో బంగారు ఆభరణాలను కలపకూడదు. ఇలా చేస్తే డైమండ్స్ అందం తగ్గుతుంది. ప్రస్తుతం డైమండ్స్ పొదిగి తక్కువ బంగారంతో వస్తున్న నెక్లెస్‌లు సింపుల్‌గా ఏ దుస్తులకైనా నప్పుతాయి. వీటిపై స్టడ్ ఇయర్ రింగ్స్ క్లాసిక్ లుక్‌ను తేవడమే కాదు, మెడ చుట్టూ మెరిసే డైమండ్స్‌తో కలిసి ముఖానికి కొత్త మెరుపును తెచ్చిపెడతాయి. చోకర్, నవరత్నాలు పొదిగిన హారాలు ఏ సందర్భానికైనా, అలాగే రిచ్ లుక్‌తో ఉండే దుస్తులపైకి నప్పుతాయి.

# మట్టి విగ్రహాలపై అవగాహన కల్పించడంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా ముఖ్య భూమిక

**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్):** పవిత్రమైన వినాయక చవితి పండుగ భాద్రపద మాసంలో శుక్లపక్ష చతుర్థి నాడు జరుపుకుంటారు. ఈ పండుగ హిందువులకు ఎంతో విశిష్టమైనది ఈ రోజున ప్రతి భక్తుడు తన ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజాధికాలు నిర్వహించి భగవంతుడి ఆశీర్వాదం పొందుతారు. అయితే వినాయక విగ్రహం అనగానే ప్రస్తుతం మార్కెట్లో లభించే పాస్టర్ ఆఫ్ ప్యారిస్తో తయారుచేసిన విగ్రహాలను చాలామంది వాడుతుంటారు. కానీ అలాంటి విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయి.. అంతేకాకుండా ధర్మ గ్రంథాలలో కూడా మట్టి గణపతిని వాడాలని పేర్కొంది. మట్టితో చేసిన గణపతి విగ్రహం ప్రయోజనాలు హిందూ మత గ్రంథ పురాణాల్లో కూడా ప్రస్తావించారు. మట్టితో చేసిన వినాయకుడి విగ్రహం పర్యావరణానికి మేలు చేయటమే కాకుండా ఇలా పూజించడం ద్వారా వినాయకుని ప్రజాబలం కూడా సిద్ధిస్తుందని పండితులు చెబుతున్నారు. వైరా మండలంలో గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన పెరగడంతో ఎక్కువమంది మట్టితో చేసిన గణనాథులను ప్రతిమలు ప్రతిష్ఠించారు. వైరా మండల కేంద్రంలో రాజస్థాన్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులు వినాయకులను సిద్ధం చేశారు. 8 నుండి 15 అడుగుల ఎత్తు వరకు ఉండే నాలుగైదు సైజుల్లో ఉన్న విగ్రహాలు అమ్ముడుపోయాయని చెబుతున్నారు.వైరాలో గత 17 సంవత్సరాలుగా మట్టితో కూడిన గణపతులను లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ అయిన లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా ప్రతి సంవత్సరం భక్తులకు ఉచితంగా మట్టి విగ్రహాలను అందిస్తున్నారు. మట్టి విగ్రహాలు భక్తులు అందించడంలో అవగాహన కల్పించడంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా ముఖ్య భూమిక పోషించారు. ఇదే స్ఫూర్తితో వాసవి క్లబ్ పలు స్వచ్ఛంద సంస్థలు



కూడా ముందుకు వచ్చి మట్టి విగ్రహాలను అందిస్తున్నారు. జల కాలుష్యం పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ వంతు బాధ్యతగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపుమేరకు ప్రతి సంవత్సరం అందిస్తున్నామని గాట్ అంబాసిడర్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. మట్టి విగ్రహాలు వాడాలని అవగాహన కల్పించడంతో మట్టి విగ్రహాల కోసం భక్తుల నుండి విశేష స్పందన వస్తుందని స్వచ్ఛందంగా వచ్చి భక్తులు తీసుకెళుతున్నారని తెలిపారు. మట్టి విగ్రహాలతోని గణపతులను పూజిస్తే వైరా రిజర్వాయర్లు నిమగ్నం చేయడం మూలంగా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు రావని అదే పాస్టర్ ప్యారిస్ తో తయారు. చేసిన విగ్రహాలు వాడటం నీరు కలుషితమై పర్యావరణానికి నష్టం చేకూరుస్తుందని జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు, డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు, తెలిపారు.

# ఉపాధ్యాయురాలికి సన్మానం చేసిన గ్రామ యువకులు

**మద్నూర్ / సెప్టెంబర్ 05 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** జుక్కల్ మండలం కత్తల్ వాడి యం పి పి యస్ పాఠశాలలో వాగ్మారె జ్యోతి (యల్. యఫ్. యల్ ) ఉపాధ్యాయరాలును పాఠశాల విద్యార్థులు, గ్రామ యువకులు సన్మానం చేశారు. గురువారం రోజున సెప్టెంబర్ 05 ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయురాలును పాఠశాల విద్యార్థులు ఇంటి నుండి తెచ్చినటువంటి గులాబీ పువ్వు అందించి ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు అని చప్పట్లు కొట్టి టీచర్ జ్యోతిని అభినందించడం జరిగింది. కత్తల్ వాడి గ్రామ యువత కూడా పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయురాలును ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయురాలు జ్యోతి వాగ్మారె సర్వేల్లి రాదా కృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయ దినోత్సవం జరుపకున్నారు. విద్యార్థులను ఉద్దేదించి జ్యోతి మాట్లాడుతూ మన జీవితంలో గురు యొక్క స్థానం మన తల్లిదండ్రుల తో సమానం అని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు ఒక మంచి మార్గం, దిశ జ్ఞానం తో విద్యార్థులకు పాఠ్య పుస్తక జ్ఞానం అందించి మంచి మార్గం వైపు విద్యార్థులు నడుచే విధంగా తీర్చిదిద్దటం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను ఇష్టం, శ్రద్ధ తో వినాలని కోరారు. ప్రతి రోజు ఇంటి వద్ద ఇచ్చినటువంటి హోమ్ వర్క్ పూర్తి చేసుకోవాలని, ఇంటి వద్ద కొంత సమయం తీసి ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను చదువే అలవాట్లు ఏర్పార్చుకోవాలని కోరారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులా యొక్క మాటలను విని మంచిగా చదివి ఉపాధ్యాయ వృత్తి సాధించడం జరిగిందని తెలిపారు.



మీరు కూడా మంచిగా చదివి , మంచి లక్షణాలు ఏర్పార్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో స్థిర పడాలని ఉపాధ్యాయురాలు జ్యోతి వాగ్మారె విద్యార్థులు పలు, సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. గ్రామస్థులు తమ యొక్క పిల్లలకు ప్రవేటు పాఠశాలలకు పంపకుండా గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు వేసి విద్యార్థుల యొక్క మంచి భవిష్యత్తుకు పూనాదివేయాలని కోరారు. గ్రామ యువకులు అంబదాస్, విష్ణు, తదితర యువకులు ఉపాధ్యాయురాలును సన్మానం చేయడం జరిగింది.

# విజయవంతంగా జరిగిన నెల నెలా మెడికల్ క్యాంపు..

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్):** ప్రతి నెలా మొదటి శనివారం ఖమ్మం మంచికంటి పంక్షన్ లో జరిగే ఉచిత మెడికల్ క్యాంపు శనివారం విజయవంతంగా జరిగింది. సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బివికె కమిటీ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ మెడికల్ క్యాంపులో బిపి, షుగర్, పక్షవాతం, ఎండోక్రెన్, చర్మవ్యాధులు, కంటి, చెవి, ముక్కు , గొంతు పేషెంట్లకు పరిక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపులో జరిగిన సభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ బిపి, షుగర్ తో ఇబ్బంది పెడుతున్న ప్రజల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి రోజు వారి జీవితంలో ఒత్తిడికి లోనుకావడం, బిజీ బిజీగా నడుస్తున్న ఈ కాలంలో బిపి షుగర్ తో భాదపడుతున్న వారు సంఖ్య పెరిగింది అని తెలిపారు. సమతుల్యంగా ఆహారం తీసుకోవడం ద్వారా బిపి, షుగర్ అరికట్టాలి అని సూచించారు. టెస్ట్ లకు, మందులకు బాగా ఖర్చు పెరిగింది అని, ఈ నేపథ్యంలోనే పేదలకు, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో వుండే విధంగా ప్రతి నెలా తప్పుకుండా మెడికల్ క్యాంపు నిర్వాహణకు ఏర్పాటు చేశామని చెప్పారు. ఉదయం ఉచితంగా అల్పాహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నెలా మరింతగా మెరుగైన వైద్యం కోసం స్పెషలిస్ట్ డాక్టర్ ను క్యాంపు కు ఆహ్వానించి టెస్ట్ లు ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో ఈ మెడికల్ క్యాంపు లో వైద్య సేవలను విస్తృత పరచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. వచ్చే నెల మొదటి శనివారం అక్టోబర్ 5న తిరిగి మెడికల్ క్యాంపు వుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు ఎండొక్రెన్ సర్జన్ డాక్టర్ రమేష్ కళ్యాణపు, డాక్టర్ శశాంక, డాక్టర్ సి.భారవి, డాక్టర్ పి.సుబ్బారావు,డాక్టర్ జి.రాజేష్, డాక్టర్ జెట్ల రంగారావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, ఖమ్మం నగర ప్రముఖులు కె. సాగర్ రెడ్డి, వాసిరెడ్డి దయానంద్, నాయకులు వై.శ్రీనివాసురావు,



ఎం. సుబ్బారావు ,బోడపట్ల సుదర్శన్, పి ఝాన్సీ, నర్రా రమేష్, పి వాసు, అరుణా, వాసిరెడ్డి వీరభద్రం, సిహెచ్ భద్రం, జె వెంకన్న బాబు, మల్లికార్జున్ రెడ్డి, గుమ్మడి బిక్షం, శివనారాయణ , నాగేశ్వరరావు, కృష్ణారావు , తదితరులు పాల్గొన్నారు.

# యస్ఆర్ బిజీయన్ఆర్ ఔన్నత్యం పెంపుదలకే అపూర్వ సమ్మేళనం




- **కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మే ళనంలో వక్తలు ఉద్ఘాటన..**
- **ఘనంగా గెంటేల నారాయణరావు వర్ధంతి..**
- **రెండు విలక్షణ పుస్తకాలు ఆవిష్కరణ...**
- **హోరెత్తించిన సాంస్కృతిక కార్యక్రమాలు..**

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్):** యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల ఔన్నత్యం పెంపుదలకే అపూర్వ సమ్మేళనం నిర్వహించినట్లు సమ్మేళనంలో పాల్గొన్న వక్తలు ఉద్ఘాటించారు. ఆదివారం ఉదయం స్థానిక ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల ప్రాంగణంలో ప్రారంభమైన అపూర్వ సమ్మేళనంలో పెద్దసంఖ్యలో కళాశాల పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. తొలుత సయ్యద్ ఇబ్రహీం ఆద్వర్యంలో కళాశాల భూరి విరాళం దాత గెంటేల నారాయణరావు 65వర్ధంతిని ఆయన విగ్రహానికి పూర్వ విద్యార్థులందరూ పూలమాలలు వేసి నివాళులర్పించారు.సమావేశంకు ముందు మరణించిన కళాశాల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులకు నివాళు లు అర్పిస్తూ యస్.మణిభూషనా చారి తీర్మానం ప్రవేశపెట్టగా సభ రెండు నిముషాలు మౌనం పాటించింది. అనంతరం ఈ కార్యక్రమంకు అద్యక్షత వహించిన కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అద్యక్షులు నల్లమోతు తిరుమలరావు మాట్లాడుతూ కళాశాల ఔన్నత్యాన్ని పెంపొందించడానికి పూర్వ విద్యార్థి సంఘం గత ఏడాది గా కృషి చేసిందన్నారు. మానవీయవిలువలు పెంపొందించడమే ధ్యేయంగా తమ సంఘం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఆటంకాలు ఎదురైనా సమావేశంకు హాజరైన పూర్వ విద్యార్థులను ఆయన ప్రశంశించారు. సమావేశంలో అతిథిగా పాల్గొన్న డిల్లీ ఇగ్నోప్రొపెసర్ యం యస్ సీనం రాజు మాట్లాడుతూ యస్ఆర్ %డ%బిజీయన్ఆర్ కళాశాల గొప్ప చరిత్ర, సంస్కృతిని సృష్టించిందని అన్నారు. కళాశాల అబివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడాలని కోరారు. సంఘం ప్రదాన కార్యదర్శి వీరెల్లి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ 13రకాలపిజీ కోర్సులు కళాశాలలో ఉన్నా,అద్యాపకులున్నా ఒక్క తరగతిగది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాకోర్టు, ఐటి హబ్ తరలించేపక్షంలో ఆభవనాలు కళాశాలకు కెటాయించాలని కోరారు. కళాశాలపూర్వ విద్యార్థి సంఘం కళాశాల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలపరిష్కారం దిశగా ఆలోచిస్తుందన్నారు. హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకరరావు మాట్లాడుతూ కళాశాల ప్రగతిశీల వారసత్వంను అందించిందని కొనియాడారు. భరత్ విద్యాసంస్థలు అధిపతి శీలం వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆనాడు కళాశాల అందించిన మానవీయ విలువలు కొనియాడారు. అనంతరం సభలో"అఖండ జ్ఞానజ్యోతి గెంటేల నారాయణరావు", "చదువులుమ్మ ఒడిలో జ్ఞాపకాలం!" పుస్తకాలను వేదికపై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంను నాళ్ళ బానూచందర్, గోపి శెట్టి వెంకటేశ్వరరావులు నిర్వహించారు. రెండు పుస్తకాలు కళాశాల ఔన్నత్యాన్ని పెంపొందిస్తాయని వక్తలు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థి నాయకుడు, ప్రముఖ యాంకర్ పూజారి గణాశంకర్ రూపొందించిన డాక్యుమెంటరీని అతిథులు ప్రారంబించారు. కట్టెకోల చిన నరసయ్య కళాశాలలోని జ్ఞాపకాలను వివరిస్తూ కళాశాల ఇచ్చిన స్ఫూర్తితో సామాజిక స్పృహ కలిగిన మంచి జీవితాన్ని గడిపేందుకు దోహదపడిందని అన్నారు. కళాశాల జ్ఞాపకాలపై కలలు పంచిన జీవితం శీర్షికన తను రచించిన కవితను ఆలపించారు. పుస్తకాల ఆవిష్కరణ నిర్వహణను ఉడుగు వెంకటేశ్వర్లు నిర్వహించారు. అపూర్వ సమ్మేళనంకు పెద్దసంఖ్యలో హాజరైన పూర్వ విద్యార్థులు తమ మిత్రులతో జ్ఞాపకాలు పంచుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థులు అయిన మల్లం రమేష్ మాట్లాడే బొమ్మ విన్యాసాలు ప్రదర్శించారు. యం.పుల్లయ్య, కాల్వ కట్ట జాన్, గోవింద్, రచయిత దీకొండ చంద్రకళ, రిటైర్ న్యాయమూర్తి మాదార్, బిచ్చల తిరుమల రావు , తదితర పూర్వ విద్యార్థులు ప్రసంగించారు.

## వంగర ఎస్సైగా దివ్య




**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 08(అక్షరం న్యూస్)::** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా గొల్లిపల్లి దివ్య ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. మడికొండ ఎస్సై గా పనిచేసిన దివ్య, బదిలీపై వంగరకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై కి స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఇదివరకు పనిచేసిన ఎస్సై వెంకటేశ్వర్లు దుగ్గొండి కి బదిలీపై వెళ్లారు.

## నాను తండాకు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత

**- 33 కుటుంబాలకు నూతన వస్త్రాలు పంపిణీ...**



**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్):** పాలేరు వరదల వలన సర్వస్వం కోల్పోయిన నాను తండ కు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత అందించారు. శనివారం ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన కూసుమంచి మండలం నర్సింహులు గూడెం పంచాయతీ పరిధిలోని నాను తండాను మార్పు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సందర్శించి తండాలో నివాసం ఉంటున్న 33 కుటుంబాలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ భారీ వర్షాలతో ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వరదలతో ఇంట్లో వస్తువులు అన్ని పాడైపోయినాయని, బియ్యం, ధాన్యం, కోళ్ళు మేకలు, పశువులను కోల్పోయారని అన్నారు. వరద బాధితులకు ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్ రావు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాణోత్ బస్కీ నాయక్, నర్సింహులగుడేం మాజీ సర్పంచ్ శీలం గురుమూర్తి, గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు హలావత్ నరశింహరావు, మండల కార్యదర్శి మూడు గన్యా నాయక్, మండల కమిటీ సభ్యులు అజ్మీర్ శంకర్, గుగులోత్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకయ్యకు నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్):** చిన్న గోపతి గ్రామానికి చెందిన కొల వెంకయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. ఆదివారం వారి దశధిన కర్మకు హాజరై చిత్ర పటానికి పూలమాలలు వేసి జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తదికమల్ల తిరుపతి రావు, పలికంటి నరేష్, తడికమల్ల నవీన్, దేగల కిరణ్, అర్జున్ తధితరులు ఉన్నారు.

## 13 వార్డ్ నందు వర్షాల వల్ల నీటితో మునిగిన ఇళ్లను పరిశీలించిన టీపీసీసీ కార్యదర్శి రంగారావు





**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్):** వైరా లో. కురుస్తున్న అది భారీ వర్షాల కారణంగా స్థానిక 13వ వార్డు నందు ఎండిఓ ఆఫీసు ఏరియాలో ఇండ్లలోకి నీరు చేరడంతో నీట మునిగిన ఇళ్లను టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు పరిశీలించారు. అనంతరం మున్సిపాలిటీ అధికారులు పిలిపించి జెసిబిల సహాయంతో ఇండ్లలో చేరిన తొలగించాలని వారికి సూచించారు. మున్సిపల్ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని యుద్ధ ప్రాతిపరంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈరోజు రేపు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భారీ వర్షాల వల్ల విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అక్కడ ప్రజలకు తెలియజేశారు.

## మళ్ళీ వర్షం నేపథ్యంలో కలెక్టర్‌తో మాట్లాడిన ఎంపీ రఘురాం రెడ్డి

**- ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని సూచన**



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్)ఖమ్మం:** ఇటీవలి భారీ వర్షాలు, వరదల ప్రభావం నుంచి ప్రజలు ఇంకా కోలుకోక ముందే.. శనివారం మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి స్పందించారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో ఫోన్ లో మాట్లాడారు. ఉన్నతాధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలని సూచించారు. లోతట్టు, వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చొప్పదండి/ కరీంనగర్, సెప్టెంబర్ 08 (అక్షరం న్యూస్ ):** ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు చొప్పదండి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో చొప్పదండి పట్టణానికి చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంచినారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ లు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్‌ని అభినందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎంపికైన మహేష్ కుమార్ గౌడ్ ని ఆదివారం కలిసి అభినందనలు తెలియజేసిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మున్ముందు మరింత ముందుకు సాగుతుందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తుందని, ప్రజా సమస్యలు పరిష్కార దిశగా పార్టీ మరింత చురుకైన పాత్ర పోషించి ప్రజల అభిమానాలు చూరగొంటుందని ఆశాభావం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యక్తం చేశారు.

## మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం





**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు 08:** వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం అని, ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకుడు నీలం యువరాజ్ అన్నారు. మండల కేంద్రంలో అండర్ పాస్ వద్ద వినాయక చవితి సందర్భంగా నీలం యువరాజ్ మట్టి గణపతి విగ్రహాలను శనివారం ఉచితంగా పంపిణీ చేశారు, ఈ మ%శీ%డల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, గాదె మహేందర్ రెడ్డి, నిక్కీరాజ్ కు మార్, నగేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ



**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 08(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఆదివారం మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి పర్యటించారు. మండలంలోని ముల్కనూర్, హవల్దార్ పల్లి, ముస్తఫాపూర్, ఎర్రబెల్లి తదితర గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం గ్రామాల్లో పర్యటించి ప్రజలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవాబ్ పాషా, లాజరస్, గద్ద సమ్మయ్య, రాజ్ కుమార్, వంగ మల్లన్న, ఎల్తూరి ప్రభాకర్, గూడ రాజయ్య, కొంగల రామచంద్రారెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**- ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 08 / అక్షరం న్యూస్ :** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలి పురం శివమార్కండేయ దేవాలయంలో కాశిగారి యాదగిరి నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ గౌడ్, మస్న వెంకటేష్, జగదీశ్, దొంత రాజు, మునగపాటి వెంకటేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# కోహెడ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థి కుటుంబానికి చేయూత



**కోహెడ/సిద్దిపేట,సెప్టెంబర్ 08(అక్షరం న్యూస్):** తమ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి కుటుంబానికి పాఠశాల పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు.వివరాల్లోకి వెళ్తే ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామానికి చెందిన ఎర్రల చంటి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తనతో పాటు చదువుకున్న కోహెడ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు వారి కుటుంబాన్ని ఆదివారం రోజున పరామర్శించారు. రూ.50 వేల ఆర్థిక సాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అతనితో చదువుకున్న పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చిన్న వయసులో మిత్రుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. 2005-06 సంవత్సరం 10వ తరగతి వరకు హాస్టల్ లో చదివిన అందరితో కలుపుగోలుగా ఉండేవాడని గుర్తు చేసుకున్నారు.చంటి కుటుంబానికి అన్నివిధలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అదే కోహెడ గురుకుల పాఠశాల లో చదువుకున్న విద్యార్థుల కోసం కోహెడ గురుకుల సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తామని,ఎవరికి ఏ ఆపద వచ్చిన సంక్షేమ నిధి నుండి ఆర్థిక సహాయం అందిస్తూ వారి కుటుంబాలకు భరోసా ఉంటామని వారు అన్నారు..ఆర్థిక సహాయం అందించిన వారిలో కోహెడ హాస్టల్ పూర్వ విద్యార్థుల బృందం జేరిపోతుల జనార్దన్,మేడి శ్రీనివాస్,ఆరేపల్లి కిరణ్,లంకదాసరి కళ్యాణ్,పెద్దెల్లి మహిపాల్,కౌటం శేఖర్,ఆరే శరత్,కనగండ్ల అజయ్,జక్కనపల్లి రాజు లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్తెనపల్లి రామకృష్ణ 24 వర్ధంతి

**- ప్రపంచ బ్యాంకు విధానల ప్రతిఘటన పోరాట యోధుడు సత్తెనపల్లి రామకృష్ణ...**



**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్):** వైరా : ప్రపంచ బ్యాంకు విధానల ప్రతిఘటన పోరాట యోధుడు సత్తెనపల్లి రామకృష్ణ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు.ఆదివారం వైరా సిపిఎం కార్యాలయం లో విద్యుత్ పోరాట యోధుడు సత్తెనపల్లి రామకృష్ణ 24 వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు అదేశాలు అమల్లో భాగంగా విద్యుత్ సంస్కరణలు వచ్చాయి అని వినియోగ బిల్లులు పెంపుదల, ప్రవైటీకరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేయిగా ప్రపంచ బ్యాంకు విధానల ప్రతిఘటన పోరాటం లో సత్తెనపల్లి రామకృష్ణ పోలీసులు కాల్పుల్లో మరణించారు అని అన్నారు. విద్యుత్ ప్రైవేటు కార్పొరేట్ పర్వం చేయుటకు కేంద్ర ప్రభుత్వం నేటికీ ప్రయత్నాలు తీవ్రతరం చేస్తుంది అని అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నుండి నేటి ఉభయ తెలుగు రాష్ట్రలు వ్యవసాయ రంగం కు ఉచిత విద్యుత్తు పథకం అమలు చేయడం లో రెండు దశాబ్దాల క్రితం జరిగిన వీరోచిత విద్యుత్ పోరాటం భూమిక అన్నారు, విద్యుత్ పోరాట స్పూర్తితో వ్యవసాయ రంగం లో కార్పొరేట్ శక్తులు ఆధిపత్యాన్ని సవాలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు మాజీ ఎంపిపి బొంతు సమత,కురుగుంట్ల శ్రీనివాసరావు మల్లెంపాటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# గుజరాత్‌లో బిఎస్ఎఫ్ మహిళా జవాన్ ఆత్మహత్య





**జ్యోతి నగర్ సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం ఎన్ టి పి సి కి చెందిన బిఎస్ఎఫ్ జవాన్ బల్ల గంగాభవాని (26) గుజరాత్ రాష్ట్రంలో ఉంటున్న తన నివాసంలోనే శనివారం కిటికీకి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. బిఎస్ఎఫ్ జవాన్ గంగాభవాని మృత దేహం ఆదివారం సాయంత్రం సుభాష్ నగర్ కాలనీలో గల తన నివాసానికి ప్రత్యేక వాహనంలో తీసుకొచ్చారు. బిఎస్ఎఫ్ , అధికారులు జవాన్లతో పాటు రామగుండం తాసిల్దార్ కుమారస్వామి, ఎన్ టి పి సి ఎస్ ఐ సతీష్ తో పాటు వివిధ విభాగాల అధికారులు ఘనంగా నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు, ఎన్టిపిసి సుభాష్ నగర్ కాలనీకి చెందిన బల్ల సుబ్రహ్మణ్యం కూతురు గంగాభవాని నాలుగు సంవత్సరాల క్రితం బిఎస్ఎఫ్ బెటాలియన్ లో జవాన్గా చేర పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో విధులు నిర్వహించిందని తండ్రి సుబ్రహ్మణ్యం తెలిపారు, సంవత్సరం క్రితం అక్కడి నుండి బదిలీపై గుజరాత్ రాష్ట్రం గల బిఎస్ఎఫ్ బెటాలియన్ కు చేరి విధులు నిర్వహిస్తుందని అన్నారు, గుజరాత్ బెటాలియన్ క్యాంపులో డ్యూటీలో కొనసాగుతున్న తమ కూతురు రెండు రోజుల క్రితం డ్యూటీ నుండి ఇంటికి వచ్చి శుక్రవారం రాత్రి తన ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని అన్నారు, బి ఎస్ఎఫ్ లో చేరిన నాటి నుండి క్రమశిక్షణతో డ్యూటీ చేస్తున్న తన కూతురు ఆత్మహత్య చేసుకుందని శనివారం ఉదయం బిఎస్ఎఫ్ అధికారులకు సమాచారం అందించార ని అన్నారు, గుజరాత్ నుండి గంగాభవాని గంగాభవానీ మృతదేహాన్ని విమానంలో హైదరాబాదు వరకు తీసుకోవచి అక్కడనుండి బిఎస్ఎఫ్ వాహనంలో ఎన్టీపీసీ కి తీసుకోవచ్చారని తెలిపారు, కాగా గంగాభవానికి ఇటీవలే చెన్నైకి చెందిన యువకుని పెళ్ళి నిశ్చితార్థం కుదిరిందని కుటుంబ సభ్యులు వివరించారు. గంగా భవానీ మరణ వార్తతో సుభాష్ నగర్ లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# పాత పెళ్లి ఎల్లయ్య ఆధ్వర్యంలో 46 డివిజన్ గణపతి మండపం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**జ్యోతి నగర్ సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** గోదావరిఖని 46 డివిజన్ ద్వారకా నగర్ లో పాతిపల్లి ఎల్లయ్య ఆధ్వర్యంలో ఆదివారం గణపతి మండపంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ వసులు భక్తులతో కలిసి ఆయన ఈ పూజలో పాల్గొన్నారు. అనంతరం అని జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఆయన భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ డివిజన్లో పర్యటిస్తూ పలు వినాయక మండపాలను సందర్శించారు. గణనాథుని కరుణతో ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలు,సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రామగుండం నియోజకవర్గం లో పంటలు పండి రైతులు ఆనందంగా ఉండాలని ఆ గణేష్ మహారాజుని వేడుకున్నారు.

కార్యక్రమంలో పాత పెళ్లి ఎల్లయ్య బొంతల రాజేష్ భక్తులు ,కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609